## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వారా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:05 | సంచిక:05 | ఆదివారం సెప్టెంబర్ 20,2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలతో యువతకు కొత్త అవకాశాలు: మోదీ

- భారత్ ఇప్పటివరకు 40 ఒప్పందాలపై సంతకాలు చేసింది; ఇవి యువత, వ్యాపారులు, రైతులు మరియు మహిళలకు కొత్త అవకాశాలను అందిస్తాయి.
- భారతీయ నైపుణ్యాలపై ప్రపంచవ్యాప్తంగా నమ్మకం పెరిగింది.
- ప్రధాని మోదీ వర్చువల్‌గా 51,000 కంటే ఎక్కువ నియామక పత్రాలను పంపిణీ చేశారు.



2లో..

## అమిత్ షాకు అస్వస్థత.. మెడికల్ కళాశాల ప్రారంభోత్సవానికి గైర్హాజరు



## చెక్-ఇన్ సమస్యతో పలు విమానాల ఆలస్యం.. ప్రయాణికుల ఆందోళన



దిల్లీ విమానాశ్రయంలో చెక్-ఇన్ సమస్యలు, ఇతర నిర్వహణ లోపాల వల్ల పలు విమాన సర్వీసులు ఆలస్యమయ్యాయి . దీంతో ప్రయాణికులు ఎయిర్‌పోర్టులో ఆందోళన చేపట్టారు. పేజి 2లో

## విశాఖ బీచ్‌లో ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్త తొలగించిన సీఎం చంద్రబాబు



రామ్‌నగర్: స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా విశాఖలోని ఆర్కే బీచ్ తీరంలో సీఎం చంద్రబాబు ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలను జీవీఎంసీ పారిశుద్ధ్య సిబ్బందితో కలిసి తొలగించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులతో సీఎం మాట్లాడారు. విశాఖ బీచ్‌కు దేశంలోనే మంచి పేరుందని, పర్యాటకులు ఎక్కువగా సాగరతీరానికి వచ్చేందుకు మక్కువ చూపుతారని, అటువంటి బీచ్‌ను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత మీపైనే ఉందని సిబ్బందితో సీఎం అన్నారు.

పేజి 2లో ▶

# వరంగల్ ఎయిర్‌పోర్టుకు మంచి పేరు సూచించండి

హైదరాబాద్: వరంగల్ ఎయిర్ పోర్టు కు పేరు సూచించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 'ఎక్స్' వేదికగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజా ప్రభుత్వం కృషితో వరంగల్ విమానాశ్రయం కల సాకారం కాబోతోందన్నారు. బీఆర్ఎస్ నేతలు పదేళ్లపాటు కుటుంబ ప్రయోజనాలు, విలాసవంతమైన ఫామ్‌హౌస్‌లపైనే దృష్టి పెట్టారు తప్ప.. వరంగల్ విమానాశ్రయం సాధించటంపై దృష్టి సారించలేదని విమర్శించారు. విమానాశ్రయం భూసేకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.295 కోట్లు కేటాయించడంతో పాటు.. అవసరమైన భూమిని సేకరించి ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియాకు అప్పగించడంతో క్షేత్రస్థాయిలో కల రూపుదిద్దుకుంటోందన్నారు. ఇది కేవలం విమానాశ్రయం మాత్రమే కాదని.. పరిశ్రమలు, పర్యాటకం, విద్య, ఉద్యోగాలు, పెట్టుబడులకు కొత్త గేట్‌వే అని సీఎం అభివర్ణించారు. అభివృద్ధి చెందుతున్న, అనుసంధానించబడిన తెలంగాణకు కొత్త చిహ్నంగా నిలవనున్న వరంగల్ మామునూరు విమానాశ్రయం నుంచి ప్రయాణించేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు ముఖ్యమంత్రి పేర్కొన్నారు.మామునూరు విమానాశ్రయం ఏర్పాటుకు చేపడుతున్న చర్యలు కీలక దశకు చేరుకున్నాయి. అనుమతుల దగ్గర నుంచి భూసేకరణ, సాంకేతిక పరమైన పరిశీలన దశలను దాటుకొని నిర్మాణ పనులను మూడు ప్యాకేజీలుగా చేపట్టేందుకు ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా నిర్ణయించింది. పేజి 2లో ▶








## ఇది కాలం తెచ్చిన కరవు కాదు..

### కాంగ్రెస్ తెచ్చిన కరవు: హరీశ్‌రావు

- శ్రీశైలంలో 84 టీఎంసీలు తీసుకున్నామని మంత్రి చెప్పారన్న హరీశ్‌రావు
- కల్వకుర్తికి ఇప్పటివరకు 8 టీఎంసీలు మాత్రమే ఎత్తిపోశారని వ్యాఖ్య
- 5 మోటార్లకు గాను 2 మోటార్లే నడుస్తున్నాయని ఆరోపణ
- మూడేళ్లలో ఏపీ 718 టీఎంసీలు, తెలంగాణ 216 టీఎంసీలు వినియోగించిందని పేర్కొన్నారు
- 2024-25లో తెలంగాణలో అతి తక్కువ నీటి వినియోగం జరిగిందని వ్యాఖ్య



2లో..

## ఎర్రవల్లి భూముల సర్వేలో మరో మలుపు



2లో..

## పార్టీ ఫిరాయింపుల దుష్ట సంస్కృతిని తెచ్చిందే కేసీఆర్: టీపీసీసీ చీఫ్



2లో..

# సంపాదకీయం

## మాతృదేశంపై మానవీయ వెలుగులు

నా మేధో వ్యాసంగాలలో నేను చాలావరకు ఒంటరిగానే కృషి చేస్తాను. పూర్వ విద్యార్థుల సంఘాలకు దూరంగా ఉంటాను. వాట్సాప్ గ్రూపులలో చేరడం నాకు ఇష్టం లేదు. ప్రముఖ హాస్యనటుడు గ్రూచో మార్క్స్ ఆలోచనా విధానమే నాది కూడా. 'నన్ను సభ్యుడిగా చేర్చుకోవడానికి ఏ క్లబ్ అయితే సిద్ధంగా ఉంటుందో అలాంటి క్లబ్‌లో నేను ఎప్పటికీ చేరను' అని గ్రూచో అన్నాడు. ఢిల్లీలో ఉన్నప్పుడు (1980ల్లో) కొన్ని సంవత్సరాల పాటు పీపుల్స్ యూనియన్ ఫర్ డెమొక్రాటిక్ రైట్స్ (పీయూడీఆర్)కు సన్నిహితంగా మెలిగేవాణ్ణి. ప్రతి శనివారం త్రివేణి కళా సంఘంలో జరిగే పీయూడీఆర్ సమావేశాలకు హాజరవుతుండేవాణ్ణి. పరిశోధక విద్యార్థిగా నాకు లభించే ఉపకార వేతనం నుంచి ఒక స్వల్ప మొత్తాన్ని ఆ హక్కుల సంఘానికి ఇస్తుండేవాణ్ణి. ఒక సందర్భంలో పీయూడీఆర్ ఏర్పాటు చేసిన నిజనిర్ధారణ సంఘంలో సభ్యుడిగా కూడా ఉన్నాను.

ఆ హక్కుల సంఘంలో నేను ఎన్నడూ కీలక కార్యకర్తగా లేను. సహ ప్రయాణికుడిని, సానుభూతిపరుడిని మాత్రమే. పౌరహక్కుల పరిరక్షణలోను, ప్రజాస్వామిక చైతన్యాన్ని పెంపొందించడంలోనూ పీయూడీఆర్ కృషి పట్ల నాకు అపార గౌరవాభిమానాలు ఉన్నాయి. 1990ల్లో నేను ఢిల్లీ నుంచి బెంగళూరుకు మారాను. దీంతో ఆ హక్కుల సంఘంతో నా సన్నిహిత సంబంధం తెగిపోయింది. ఇటీవల ప్రచురితమైన అంకితా పాండే పుస్తకం 'దీవఎశీఎఅఅస్త్ర చాశ్రీశ్రీఅవం: జఅఅజఅశ్రీ ాఅఎవతీఅవం చాషీఅజఅంఎ అఅ ×అఎఖ' చదివినప్పుడు పీయూడీఆర్‌తో నా సంబంధాలు జ్ఞాపకమొచ్చాయి. 'ఖశ్రీశ్రీఎ ఖషీఅజఅంఎ'కు ఉదాహరణగా పౌర హక్కుల సంఘాలను ఆమె పేర్కొన్నారు. 'ప్రత్యక్ష, వ్యక్తిగత లేదా భౌతిక ప్రయోజన సంబంధం లేనివారు ఒక అణగారిన వర్గానికి మద్దతుగా చేపట్టే సామూహిక చర్య'గా 'అల్లే యాక్టివిజం'ను ఆమె నిర్వచించారు. భారతదేశ పౌరహక్కుల ఉద్యమాల్లో రెండు విస్తృత ధోరణులు ఉన్నాయని అంకితా పాండే వివరించారు. ఒకటి-- రాజ్యాంగంలో క్రోడీకరించిన పౌరుల హక్కుల రక్షణ కాగా, మరొకటి ప్రజల విస్తృత సామాజిక, ఆర్థిక హక్కుల సాధన.

1970ల్లో కలకత్తా కేంద్రంగా పనిచేసిన అసోసియేషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ డెమొక్రాటిక్ రైట్స్ (ఏపీడీఆర్) స్వతంత్ర భారతదేశంలో ప్రప్రథమ పౌర హక్కుల సంఘం. నక్సలైట్ ఉద్యమంతో సంబంధమున్న జైలు ఖైదీలపట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఈ తొలి పౌరహక్కుల సంఘం విశేష కృషి చేసింది.

కాలక్రమానుసారంగా ఏపీడీఆర్ మొట్టమొదటి హక్కుల సంఘం అయినప్పటికీ విస్తృత కృషి చేసిన హక్కుల సంఘం మాత్రం పీయూడీఆర్ అని చెప్పవచ్చు. పలు దశాబ్దాల పాటు చేసిన కృషిలో దాదాపు 300 నివేదికలను ఈ సంఘం ప్రచురించింది. విచారణలో ఉన్న ఖైదీలపై పోలీసుల క్రౌర్యం, ఎన్‌కౌంటర్ మరణాలు, అసంఘటితరంగ కార్మికుల దుస్థితి, అడవులపై ఆదివాసీల హక్కులకు ఎసరు పెట్టిన చట్టాలు, మహిళలపై దాడులు, దౌర్జన్యాలు, దళితులపై దురాగతాలు, మతపరమైన మైనారిటీలపై వివక్ష మొదలైన అంశాలపై ఏపీడీఆర్ నివేదికలు పథ నిర్దేశకమైనవి. ఆ నివేదికల్లో అనేకం ఇప్పుడు ఏపీడీఆర్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి. న్యూఢిల్లీ కేంద్రంగా పనిచేసిన పీపుల్స్ యూనియన్ ఫర్ సివిల్ లిబర్టీస్ (పీయూసీఎల్) మరో ప్రముఖ హక్కుల సంఘం. న్యాయకోవిదుడు జస్టిస్ వీఎం తార్కుండే సారథ్యంలో ఇది పలు రాష్ట్రాల్లో పనిచేసింది. ఆంధ్రప్రదేశ్ సివిల్ లిబర్టీస్ కమిటీ, హ్యూమన్ రైట్స్ ఫోరమ్ ఉభయ తెలుగు రాష్ట్రాలలో క్రియాశీలకంగా ఉన్నాయి. మహారాష్ట్రలో క్రియాశీలకంగా ఉన్న కమిటీ ఫర్ ది ప్రొటెక్షన్ ఆఫ్ డెమొక్రాటిక్ రైట్స్ వ్యవస్థాపకులలో అస్ఘర్ అలీ ఇంజినీర్ ఒకరు.

అంకితా పాండే పుస్తకంలోని ఒక అధ్యాయం భారతదేశంలోని పౌరహక్కుల సంఘాల ప్రధాన కార్యాచరణ రూపమైన 'నిజనిర్ధారణ నివేదికల (ఫ్యాక్ట్--ఫైండింగ్ రిపోర్ట్స్)పై దృష్టి సారించింది. హింసను ప్రేరేపించడంలోనూ, తద్వారా పౌరుల భద్రత, రక్షణ, ప్రజాస్వామ్య హక్కులను ఉల్లంఘించడంలోనూ ప్రభుత్వాధికారుల నేరపూరిత బాధ్యతను నిరూపించడానికి ఈ నివేదికలు ప్రయత్నిస్తాయి. ఈ నివేదికలు మూడు ముఖ్యమైన విధులు నిర్వర్తించాయని అంకితా పాండే వివరించారు. మొదటిది-- ప్రజల జ్ఞాపకాలను చట్టపరంగా ఉపయోగపడే ఆధారాలుగా మార్చాయి. నిజ నిర్ధారణ సంఘాలు ప్రజల వాంగ్మూలాలను క్రమబద్ధీకరించి, ధ్రువీకరించి ఒక నివేదిక రూపంలో భద్రపరిచాయి. తద్వారా వాటిని న్యాయస్థానాలు అంగీకరించేలా చేశాయి; రెండోది-- సంఘటనల పూర్వాపరాల చరిత్రను సవివరంగా నమోదు చేయడం; మూడోది-- పోలీసు రికార్డులు, పరిపాలనా పరమైన పత్రాలు, నివేదికలలోని లోపాలను గుర్తించడం, పరస్పర విరుద్ధ విషయాలను ఎత్తిచూపడం, తద్వారా వాస్తవాలను తారుమారు చేసిన రికార్డులను బయటపెట్టడం.

అధికారిక కథనాలను నిరాకరించి, వాటిలోని అసంగతాలు, పరస్పర వైరుధ్యాలను బహిర్గతం చేసి, తద్వారా ప్రజల, పత్రికల దృష్టిలో వాటి విశ్వసనీయతను ప్రభావదాయకంగా ప్రశ్నించడమే ఈ 'నిజ నిర్ధారణ' నివేదికల లక్ష్యం. ప్రభుత్వం పాల్పడిన తప్పుడు పనులపై అవి వెలుగులు ప్రసరించాయి. ప్రభుత్వాధికారుల పక్షపాతాలు, పాక్షికాభిప్రాయాలను అవి బాహాటపరిచాయి.

ఈ పౌరహక్కుల సంఘాల కార్యకర్తలు అందరూ స్వచ్ఛంద సేవకులే. రాజ్యాంగ స్ఫూర్తితో సముదాత్త ఆశయాల సాధనకు అంకితమై సమాజ శ్రేయస్సుకు నిస్వార్థంగా శ్రమిస్తున్న ఉదాత్త వ్యక్తులు. విదేశీ, కార్పొరేట్ నిధులు ఏ విధంగానూ తీసుకోరు. సమాజ దురభిప్రాయాలు, ప్రభుత్వాల వ్యతిరేకత నెదుర్కొంటూ అవిరామంగా, అవిశ్రాంతంగా పనిచేస్తున్న నిజమైన ప్రజా సేవకులు. బాహ్య ఒత్తిళ్లతో పాటు ఒక అంతర్గత సవాల్‌ను కూడా వారు ఎదుర్కొన్నారు: రాజ్యం పట్ల విమర్శనాత్మక వైఖరిని పాటిస్తూ అదే సమయంలో రాజకీయ పక్షాల ప్రభావం లేకుండా స్వతంత్రంగా వ్యవహరించడం. దీనితో పాటు జెండర్ న్యాయానికి సంబంధించిన ప్రశ్న కూడా వారిని వెంటాడింది. పీయూడీఆర్, ఏపీసీఎల్‌సీ ప్రముఖ కార్యకర్తల్లో పలువురు మహిళలు ఉన్నారు. పౌరులకు వ్యతిరేకంగా రాజ్య వ్యవస్థ పాల్పడుతున్న హింసాత్మక కార్యకలాపాలపైనే హక్కుల సంఘాలు తమ దృష్టిని కేంద్రీకరించాలని వారి పురుష సహచరుల వాదన.. మహిళా కార్యకర్తలు వారితో ఏకీభవించడం లేదు. కుటుంబ జీవిత పరిధిలో చోటు చేసుకుంటున్న హింస గురించి కూడా హక్కుల సంఘాలు పట్టించుకోవాలనేది మహిళా ఉద్యమకారుల వాదన. ప్రజాస్వామిక హక్కుల విస్తృత చట్రంలో ఒక ప్రధాన భాగంగా మహిళా హక్కులను అంతిమంగా హక్కుల సంఘాలు అంగీకరించాయి. పౌరహక్కుల ఉద్యమంలో పనిచేస్తున్న వారిలో విద్యావేత్తలు, పాత్రికేయులు, న్యాయవాదులు ప్రధానంగా ఉన్నారని అంకితా పాండే పేర్కొన్నారు. వేతన జీవులు అయిన ఈ మధ్యతరగతి విద్యావంతులు తమ మాతృదేశాన్ని మరింత న్యాయమైన, మానవీయ సమాజంగా రూపొందించేందుకు అంకితమైన ఆదర్శవాదులు. భారత రాజ్య వ్యవస్థ అభియోగాల మేరకు సుదీర్ఘకాలం జైలు నిర్బంధంలో ఉన్న న్యాయవాది, హక్కుల కార్యకర్త సుధా భరద్వాజ్ అభిప్రాయాన్ని పాండే తన పుస్తకంలో ఉటంకించారు: 'నేను జైలులో మూడు సంవత్సరాలు గడిపాను. నా జైలు జీవితం చాలా బాధాకరంగా ఉన్నదనడంలో సందేహమేమీ లేదు. అయితే నాకంటే దురదృష్టవంతులు చాలామంది ఉన్నారు. వారి దుస్థితికి రోదించాను. నా హృదయం ద్రవించింది. మీరు అటువంటి దుష్కర పరిస్థితుల్లో ఉన్నప్పుడు మీ గురించి మీరు బాధపడడం కష్టం. బాధల్లో ఉన్న ఇతరులకు మీరు సహాయం చేయాల్సి ఉంటుంది.'

కీర్తిశేషుడు సీవీ సుబ్బారావు (1953--94)దీ ఇటువంటి మానవీయ స్వభావమే. పీయూడీఆర్ కార్యకలాపాల్లో ఆయన చాలా సంవత్సరాల పాటు కీలకపాత్ర వహించారు. 1984లో సిక్కుల ఊచకోతపై పీయూడీఆర్ నివేదిక 'హు ఆర్ ది గిల్టీ'తో అంకిత పుస్తకం ప్రారంభమైనా సుబ్బారావు గురించి ఆమె ప్రస్తావించలేదు. ఆ నివేదిక ప్రధాన రచయిత సుబ్బారావే. అంకితా పాండే కథనంలో సుబ్బారావు ప్రస్తావన లేకపోవడాన్ని ఆమె తప్పుగా భావించలేము. ఎందుకంటే ఇతరుల కోసం తాను చేసిన పనిని ఆయన ఎప్పుడూ ఏ విధంగానూ చెప్పుకునేవారు కాదు. పీయూడీఆర్ కృషిలో తన ప్రమేయం గురించిన ప్రస్తావన రావడాన్ని ఆయన నిరాకరించేవారు. సుబ్బారావును ప్రత్యక్షంగా కలిసి, గమనిస్తేనే ఆయన ఎటువంటి ఉదాత్తుడో అర్థమవుతుంది. భారత ప్రజాస్వామ్యానికి ఆయన నిశ్చయంగా ఒక నిజమైన హీరో.

చిన్న చిన్న లోపాలు ఉన్నప్పటికీ అంకితా పాండే పుస్తకం విశిష్టమైనది. పౌరహక్కుల ఉద్యమాన్ని స్థూలంగా సమీక్షించిన విలువైన గ్రంథమది. అంకిత పుస్తకంతో పాటు దివంగత నీలాంజన్ దత్తా పుస్తకం 'సివిల్ లిబర్టీస్ మూవ్‌మెంట్ ఇన్ ఇండియా: ఫ్రమ్ కలోనియల్ టైమ్స్ టు ది ప్రెజెంట్'ను కూడా చదవాలి. మీడియా ఉదాసీనత, పోలీసు వ్యవస్థ క్రూరత్వం, న్యాయవ్యవస్థ అలక్ష్యం, మోదీ ప్రభుత్వ క్రియాశీల వ్యతిరేకతతో సహా పలు అపాయాలు ప్రజాస్వామిక ఆలోచనాశీలురు అయిన పౌరులకు వాటిల్లుతున్న ప్రస్తుత సందర్భంలో ఆ రెండు పుస్తకాలకు మరింత ప్రాసంగికత ఉన్నది. పెరుగుతున్న కేంద్రీకృత అధికారం, నిరంకుశ పాలనా ధోరణులు, వేగంగా ప్రబలమవుతున్న మెజారిటీవాదం

## విశాఖ బీచ్‌లో ప్లాస్టిక్ వ్యర్థాలు,

మొదటిపేజీ తరువాయి

### మూరీ మిక్చర్ బాగుంది..

స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు బీచ్ పరిసరాల్లోని చిరు వ్యాపారులను పలకరించారు. ఈ సందర్భంగా మూరీ మిక్చర్, పీనట్ మసాలా తయారు చేసి విక్రయిస్తున్న అట్టాడ నాగమణితో మాట్లాడారు. ఆమె స్వయంగా తయారు చేసిన మూరీ మిక్చర్‌ను సీఎం రుచి చూసి బాగుందని కితాబిచ్చారు. అనంతరం ఆమెకు డబ్బులు ఇచ్చి, కలిసి ఫొటో దిగారు. ఈ సందర్భంగా నాగమణి తన వ్యక్తిగత పరిస్థితిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వ్యక్తిగత కారణాలతో భర్తతో విడాకులు తీసుకున్నట్లు, ప్రస్తుతం తనకు స్థిరమైన ఆదాయం, ఆధారం లేదని తెలిపారు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని కోరారు. ఆమె పరిస్థితిని తెలుసుకున్న సీఎం ఒంటరి మహిళగా ఆమెకు పింఛను అందేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

ముఖ్యమంత్రి బీచ్‌లోకి రాగానే శానిటరీ ఇన్‌స్పెక్టర్ గోవింద్‌తో మాట్లాడారు. బీచ్‌లో పారిశుద్ధ్య నిర్వహణ ఎలా కొనసాగుతోంది? వినాయక నిమజ్జనాలు ఎక్కువగా జరిగే సమయంలో వ్యర్థాలు ఎంత సమయంలో, ఏ విధంగా తొలగిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. దీనికి గోవింద్ సమాధానమిస్తూ జీవీఎంసీ కమిషనర్ నిరంతరం పారిశుద్ధ్య పనులను పర్యవేక్షిస్తున్నారని, రాత్రి ఒంటిగంట వరకు నిమజ్జనాలు జరిగినా ఉదయం ఆరు గంటలకల్లా బీచ్‌ను పూర్తిగా పరిశుభ్రం చేస్తున్నామని వివరించారు. మూడు షిఫ్టుల్లో మొత్తం 42 మంది కార్మికులు విధులు నిర్వహిస్తూ, సందర్శకులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు సీఎంకు తెలిపారు.

## అట్టహాసంగా ప్రారంభమైన WAPL పోటీలు

మొదటిపేజీ తరువాయి

అమరావతి: మంగళగిరి స్టేడియంలో ఉమెన్ ఏపీఎల్ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఉమెన్ ఏపీఎల్ ట్రోఫీని నారా బ్రాహ్మణి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారత జట్టు మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్‌తోపాటు విజయవాడ ఎంపీ, ఏసీఏ అధ్యక్షుడు కేశినేని శివనాథ్, కార్యదర్శి సానా సతీష్, గవర్నింగ్ కౌన్సిల్ ఛైర్మన్ సుజయ్ కృష్ణరంగారావు, సినీ నటి స్నిగ్ధ తదితరులు పాల్గొన్నారు. హేమచంద్ర, గీతామాధురి పాటలతో అలరించారు.

## పార్టీ ఫిరాయింపుల దుష్ట సంస్కృతిని తెచ్చిందే కేసీఆర్: టీపీసీసీ చీఫ్

మొదటిపేజీ తరువాయి

దానం నాగేందర్ విషయంలో కోర్టు తీర్పు బీఆర్ఎస్, కేసీఆర్‌కి చెంపపెట్టు లాంటిదని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. కోర్టు తీర్పును తాము స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం కాంగ్రెస్‌దేనని ధీమా వ్యక్తం చేశారు. "పార్టీ ఫిరాయింపుల దుష్ట సంస్కృతిని తెచ్చిందే కేసీఆర్. తెదేపాలో గెలిచిన తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను, కాంగ్రెస్‌లో గెలిచిన సబితను బీఆర్ఎస్‌లో చేర్చుకుని మంత్రులను చేశారు. ప్రభుత్వాలను పడగొట్టి.. పార్టీలను చీల్చిన చరిత్ర భాజపాది. దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను భాజపా నాశనం చేస్తోంది" అని టీపీసీసీ చీఫ్ వ్యాఖ్యానించారు.

## ఎర్రవల్లి భూముల సర్వేలో మరో మలుపు

మొదటిపేజీ తరువాయి

ఎర్రవల్లి: సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం ఎర్రవల్లి(జుతీతీఖఅఖశ్రీశ్రీఅ)లో భూముల సర్వే మరో మలుపు తిరిగింది. కేసీఆర్ ఫామ్‌హౌస్ సమీపంలోని 325 సర్వే నెంబరులో 388 ఎకరాల భూమిని రెవెన్యూ అధికారులు సర్వే చేస్తున్నారు. అయితే, ఈ భూముల్లో తమకూ వాటా ఉందంటూ శివారు వెంకటాపూర్ గ్రామస్థులు ఆందోళనకు దిగారు. 388 ఎకరాల్లో ఎర్రవల్లి గ్రామస్థులకు 250 ఎకరాలు మాత్రమే ఉందని, మిగిలిన భూమిలో తమకూ హక్కులు ఉన్నాయని వెంకటాపూర్ వాసులు చెబుతున్నారు. కాస్రా, సిత్వార్ రికార్డుల ఆధారంగా సర్వే నిర్వహించాలని డిమాండ్ చేశారు. గతంలో అధికారులు, సిబ్బంది చేసిన తప్పిదాల కారణంగానే భూ రికార్డుల్లో మార్పులు చోటు చేసుకున్నాయని ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న సర్వేలో తమకు అన్యాయం జరగకుండా చూడాలని అధికారులను కోరుతున్నారు.

జన్వాడ ఫామ్‌హౌస్‌ను పరిశీలించిన కాంగ్రెస్ నేతలు

రైతులకు నోటీసులు ఇస్తున్న అధికారులు

ఎర్రవల్లిలోని సర్వే నెంబరు 325లో వ్యవసాయం చేసుకుంటున్న రైతులకు అధికారులు నోటీసులు ఇచ్చారు. విడతల వారీగా నోటీసుల ప్రక్రియ కొనసాగుతోంది. మొత్తం 215 మందికి నోటీసులు ఇవ్వాలని అధికారులు నిర్ణయించగా.. ఇవాళ 50మంది రైతులకు జారీ చేశారు. సర్వే నెంబరు 325లో ఈనెల 21 నుంచి 4 విడతల్లో సర్వే కొనసాగనుంది. 21వ తేదీన రైతులు భూమి వద్దకు వచ్చి వివరాలు తెలియజేయాలని నోటీసులో పేర్కొన్నారు.

## యూపీఐ పేమెంట్లు స్వీకరించబోం.. నగదు మాత్రమే!




దిల్లీ: కేంద్రం తీసుకొచ్చిన మర్చంట్ డిస్కౌంట్ రేట్ విధానంపై వ్యతిరేకత వ్యక్తమవుతోంది. తాము యూపీఐ చెల్లింపులు స్వీకరించబోమని, నగదు మాత్రమే తీసుకుంటామని కొందరు వ్యాపారులు బోర్డులు పెడుతున్నారు. ఒకవేళ యూపీఐ పేమెంట్ చేస్తే అదనంగా చెల్లించాలంటున్నారు. దిల్లీ శివారులోని ఘజియాబాద్‌లో ఈ తరహా బోర్డులు ఎక్కువగా దర్శనమిస్తున్నాయి.

పెద్ద వ్యాపార సంస్థలు, ఇ-కామర్స్ సంస్థలతో (పీ2ఎం) చేసే రూ.2000కు మించిన లావాదేవీలపై 0.4 శాతం ఎండీఆర్ విధిస్తున్నట్లు కేంద్రం ప్రకటించిన సంగతి తెలిసిందే. అక్టోబర్ 15 నుంచి దీనిని అమలు చేయనున్నారు. కాగా, దీనిపై వ్యాపారుల నుంచి నిరసనలు వ్యక్తమవుతున్నాయి. అదనపు ఖర్చును భరించేందుకు వారు ఇష్టపడటం లేదు. ఎండీఆర్ అమల్లోకి వచ్చిన తర్వాత వీలైనంత వరకు నగదునే చెల్లించాలని పెద్ద మొత్తంలో కొనుగోళ్లు చేసేవారిని ఇప్పటి నుంచే సిద్ధం చేస్తున్నారు.

## స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలతో యువతకు కొత్త అవకాశాలు: మోదీ

మొదటిపేజీ తరువాయి

భారత్ పలు దేశాలతో కుదుర్చుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు దేశీయ యువతకు కొత్త అవకాశాలను కల్పిస్తాయని ప్రధాని మోదీ (ూవీ వీశీఱ) తెలిపారు. దేశీయ నైపుణ్యాలపై ప్రపంచవ్యాప్తంగా విశ్వాసం పెరిగిందన్నారు. వర్చువల్‌గా నిర్వహించిన రోజ్‌గార్ మేళాలో ఆయన ఈ మేరకు వ్యాఖ్యనించారు. కొత్తగా ఎంపికైన అభ్యర్థులకు 51 వేల కంటే ఎక్కువ నియామక పత్రాలను జారీ చేశారు.

'భారత్ ఇప్పటివరకూ 40 స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలపై సంతకాలు చేసింది. వ్యాపారులు, రైతులు, మహిళలు.. ఇలా ప్రతి ఒక్కరికీ కొత్త అవకాశాలు లభిస్తాయి. ప్రపంచంలోనే మూడో ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదిగింది. గుర్తింపు పొందిన స్టార్టప్‌లు దాదాపు సగం వరకు టైర్-2 టైర్-3 నగరాల నుంచే పుట్టుకొస్తున్నాయి. దేశీయ లక్ష్యాల సాధనకు యువతే కీలకం' అని మోదీ అన్నారు. యువతకు సమగ్ర అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమన్నారు.

## అమిత్ షాకు అస్వస్థత.. మెడికల్ కళాశాల ప్రారంభోత్సవానికి గైర్హాజరు

మొదటిపేజీ తరువాయి

హుబ్బళ్లి: కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అస్వస్థతకు గురయ్యారు. షెడ్యూల్ ప్రకారం ఇవాళ (శనివారం) ఆయన కర్ణాటకలోని హుబ్బళ్లిలో రూ.700 కోట్లతో నిర్మించిన కేఎల్ఈ జగద్గురు గంగాధర్ మహాస్వామిగళు మూరుసావిరమఠ్ మెడికల్ కళాశాల నూతన భవనంతోపాటు, 1,200 పడకల కేఎల్ఈ హాస్పిటల్ అండ్ మెడికల్ రీసెర్చ్ సెంటర్‌ను ప్రారంభించాల్సి ఉంది. ఈ క్రమంలో, శుక్రవారం రాత్రే ఆయన హుబ్బళ్లిలోని హోటల్‌కు చేరుకున్నారు.

అక్కడ అస్వస్థతకు గురికావడంతో వైద్యుల సలహా మేరకు కార్యక్రమానికి హాజరుకాకుండా హోటల్‌లోనే ఉండిపోయారు. అమిత్ షా గైర్హాజరైన నేపథ్యంలో కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి, కర్ణాటక వైద్య విద్యాశాఖ మంత్రి శరణ్ ప్రకాశ్ పాటిల్, మాజీ సీఎం బసవరాజ్ బొమ్మై ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా కేఎల్ఈ సొసైటీ ఛైర్మన్, రాజ్యసభ మాజీ ఎంపీ ప్రభాకర్ కోరే మాట్లాడుతూ.. ఈ చరిత్రాత్మక కార్యక్రమానికి అమిత్ షా హాజరు కావాల్సి ఉన్నప్పటికీ.. ఆరోగ్య కారణాల రీత్యా దూరంగా ఉన్నారని వెల్లడించారు.

## చెక్-ఇన్ సమస్యతో పలు విమానాల ఆలస్యం.. ప్రయాణికుల ఆందోళన

మొదటిపేజీ తరువాయి

శనివారం ఉదయం దిల్లీ నుంచి బయల్దేరాల్సిన నాలుగు దేశీయ, ఓ అంతర్జాతీయ విమానాలు ఆలస్యమయ్యాయి. దీనివల్ల వందల సంఖ్యలో ప్రయాణికులు ప్రభావితమయ్యారు. టెర్మినల్ 1లో చెక్-ఇన్ సిబ్బంది విధులకు హాజరు కాకపోవడంతో కొన్ని గంటల పాటు చెక్-ఇన్ ప్రక్రియకు అంతరాయం కలిగిందని అధికారులు వెల్లడించారు. ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి స్పైస్‌జెట్ (రాజూఅఎవజీవ్) ఎయిర్‌లైన్స్ క్షమాపణలు

## వరంగల్ ఎయిర్‌పోర్టుకు మంచి పేరు సూచించండి

మొదటిపేజీ తరువాయి

ఇప్పటికే రెండు ప్యాకేజీల పనులకు వేర్వేరుగా టెండర్లు పిలిచి ప్రక్రియను పూర్తి చేసిన విషయం తెలిసిందే. విమానాశ్రయం నిర్మాణాలు జరిగే ప్రాంగణం 953 ఎకరాల చుట్టూ ప్రహరీ నిర్మాణం తొలి ప్యాకేజీలో చేపట్టనున్నారు. రన్‌వే, ఆవరణలో పార్కింగ్, సీవరేజ్ వ్యవస్థ నిర్మాణ పనులను రెండో ప్యాకేజీలో ప్రతిపాదించారు. ఇక ఆఖరు ప్యాకేజీ పనులైన టెర్మినల్ భవనం, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ టవర్, ఫైర్ స్టేషన్, విద్యుత్తు సబ్‌స్టేషన్ నిర్మాణాలను రూ.213.59 కోట్లతో చేపట్టనున్నారు. ఈ పనులకు సంబంధించి తాజాగా టెండర్లు పిలిచి నవంబరు నాటికి పూర్తయ్యేలా కార్యాచరణను సిద్ధం చేశారు. డిసెంబరులో శంకుస్థాపనకు ఏర్పాట్లు చేయనున్నట్లు ఏఏఐ వర్గాల ద్వారా తెలిసింది.

## ఇది కాలం తెచ్చిన కరవు కాదు..

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: కృష్ణా జలాల్లో మన వాటా వాడుకోవడంలో తెలంగాణ పూర్తిగా విఫలమైందని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

"ఈ ఏడాది శ్రీశైలంలో ఇప్పటికే 84 టీఎంసీలు తీసుకున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అసెంబ్లీలో చెప్పారు. కల్వకుర్తికి ఇప్పటి వరకు కేవలం 8 టీఎంసీలు మాత్రమే ఎత్తిపోసి.. 84 టీఎంసీలు అని చెప్పారు. కల్వకుర్తికి నీళ్లు ఎత్తిపోసే.. 5 మోటార్లకు గాను కేవలం 2 మోటార్లు నడుపుతున్నారు. 2024, 2025లో కృష్ణానదిలో అత్యధిక నీళ్లు వాడుకున్నామని మంత్రి ప్రకటించారు. కానీ, ఈ మూడేళ్లలో తెలంగాణ అతి తక్కువ వాడుకున్నట్టు కేఆర్ఎంబీ లెక్కలు చెబుతున్నాయి. ఈ మూడేళ్లలో ఏపీ 718 టీఎంసీలు వాడితే.. తెలంగాణ కేవలం 216 టీఎంసీలు వాడింది. తెలంగాణ ఏర్పడిన తర్వాత అతితక్కువ వినియోగం 2024-25లో జరిగింది. నీళ్లుండి, మోటార్లు ఉండి, వ్యవస్థ ఉండి నడపలేకపోవడమంటే.. ఇది కాలం తెచ్చిన కరవు కాదు, కాంగ్రెస్ తెచ్చిన కరవు. ఏపీ ప్రభుత్వం పోతిరెడ్డిపాడు, వెలిగొండకు నీళ్లు తరలించుకుపోతోంది?ణ్ణ అని హరీశ్‌రావు ఆరోపించారు.

## 'ఇండియా పోస్ట్' పేరిట గిఫ్ట్‌ల ప్రచారం నిజమేనా?




భారతీయ తపాలా శాఖ'డాక్ సేవా గిఫ్ట్స్' అనే పథకం పేరిట గిఫ్ట్‌లను పంపిణీ చేస్తోందంటూ సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరుగుతోంది. ఈ ప్రచారంపై పీఐబీ ఫ్యాక్ట్‌చెక్ విభాగం స్పందించింది. ఆ క్లెయిమ్ పూర్తి అవాస్తవమని తేల్చి చెబుతూ 'ఎక్స్' వేదికగా పోస్టు పెట్టింది. డాక్ సేవా గిఫ్ట్స్ అనే పేరుతో ఉన్న ఏవైనా బహుమతులు, రివార్డులు, లక్కీడ్రా పథకాలతో ఇండియా పోస్టుకు ఎలాంటి సంబంధంలేదని స్పష్టం చేసింది.

ప్రజలు అనుమానాస్పద వెబ్‌సైట్‌లు, లింక్‌లపై క్లిక్ చేయొద్దని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేసింది. అలాగే, వ్యక్తిగత సమాచారం, బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీ, ఆధార్ నంబర్ వివరాలను ఎవరితోనూ షేర్ చేయొద్దని సూచించింది. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి ఏదైనా అనుమానాస్పద సమాచారం (లింక్‌లు, మెసేజ్‌లు, ఫొటోలు, వీడియోలు) గుర్తిస్తే వెంటనే పీఐబీ ఫ్యాక్ట్‌చెక్ వాట్సప్ నంబర్ 8799711259, ఈ-మెయిల్ ఖఙ్వీఎష్ట్రవషెఎఏజూఅఎ.స్త్రశీజ.ఱఅ ద్వారా సమాచారం ఇవ్వాలని కోరింది.

# ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతో స్వచ్ఛ గ్రామాల నిర్మాణం

**•ఎంపీడీఓ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో కార్యక్రమం**

ఎల్కతుర్తి, సెప్టెంబర్ 19 (జనసముద్రం)

స్వచ్ఛత సేవా కార్యక్రమాల్లో భాగంగా ఎల్కతుర్తి మండలంలోని భావుపేట గ్రామంలో శనివారం భారీ శ్రమదానం, స్వచ్ఛతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్, సీఈఓ, డీఆర్డీఓ, డీపీఓ ఆదేశాల మేరకు ఎంపీడీఓ విజయ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు చేపట్టారు. భావుపేట ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన శ్రమదానంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళలు, సిబ్బంది పాల్గొని పరిసరాలను శుభ్రం చేశారు. అనంతరం స్వచ్ఛతపై అవగాహన కల్పిస్తూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ



విజయ్ మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛత సేవా కార్యక్రమాలు, శ్రమదానాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ కార్యక్రమాల్లో భాగస్వాములై గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేయాలని కోరారు. జిల్లా స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ ప్రతినిధి సంపత్ కుమార్ మాట్లాడుతూ చిన్నారుల నుంచి పెద్దల వరకు ప్రతి ఒక్కరిలో స్వచ్ఛతపై అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. తడి



చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ విజయ్, సర్పంచ్, ఎంపీఓ గణపతి, ఏపీఓ అనిత, ఈసీ శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ ప్రతినిధి సంపత్ కుమార్, మహిళలు, పంచాయతీ సిబ్బంది, ఈజీఎస్ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఓబీ ప్రతిపాదనకు బ్రేక్.. ఆర్‌యూబీపై సర్వేకు శ్రీకారం

**•400 కుటుంబాలకు ఊరట.. ఇళ్లకు నష్టం లేకుండా ప్రత్యామ్నాయ మార్గంపై కసరత్తు**

మల్కాజిగిరి, సెప్టెంబర్ 20 జనసముద్రం న్యూస్

ఓల్డ్ మల్కాజిగిరి, బాల సరస్వతి నగర్, లక్ష్మీ సరస్వతి నగర్, సర్దార్ పటేల్ నగర్, దుర్గా నగర్, కృష్ణ సాయి కాలనీ, హైదర్ నగర్ ప్రాంతాల మీదుగా ఓల్డ్ మల్కాజిగిరి మెయిన్ రోడ్డు నుంచి అప్పర్‌గూడ మెయిన్ రోడ్డు వరకు ప్రతిపాదించిన ఆర్ఓబీ నిర్మాణంతో సుమారు 400 కుటుంబాల నివాసాలు ప్రభావితమయ్యే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు.

బాధిత కుటుంబాల అభ్యంతరాల నేపథ్యంలో మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ ఆధ్వర్యంలో స్థానికులు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిలి ని కలిసి సమస్యను వివరించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే రైల్వే, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు.

ఆర్ఓబీ నిర్మాణం వల్ల నివాస ప్రాంతాలకు నష్టం కలగకుండా ప్రత్యామ్నాయంగా ఆర్‌యూబీ



నిర్మాణాన్ని పరిశీలించాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. దీంతో హైదర్ నగర్ ప్రాంతంలో మున్సిపల్ అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించారు.

బాధిత కుటుంబాల ఇళ్లకు నష్టం కలగకుండా చిన్నచిన్న మార్పులు, చేర్పులతో ఆర్‌యూబీ నిర్మాణానికి అనుకూలమైన మార్గాన్ని పరిశీలిస్తున్నారు. సమస్యపై స్పందించి అధికారులతో సమన్వయం చేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ కు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పరశురాం రెడ్డి, చిన్న యాదవ్, శ్రీనివాస్ గౌడ్, ఎస్.పీ. నగర్ సంక్షేమ సంఘం ప్రతినిధులు రాములు, శ్రీకాంత్‌తో పాటు వివిధ కాలనీలకు చెందిన నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మహమ్మదాపురంలో ఎస్.ఐ.ఆర్ హియరింగ్‌పై గ్రామసభ

**•326, 327 పోలింగ్ కేంద్రాల పరిధిలో నిర్వహణ హాజరైన అధికారులు గ్రామస్థులు**

జన సముద్రం న్యూస్ । నల్లగొండ । నాంపల్లి । సెప్టెంబర్ 19:

నల్లగొండ జిల్లా నాంపల్లి మండలం మహమ్మదాపురం గ్రామంలో 326, 327 పోలింగ్ కేంద్రాల పరిధిలో సర్ హియరింగ్‌కు సంబంధించిన గ్రామసభ నిర్వహించారు. గ్రామంలో నిర్వహించిన ఈ గ్రామసభకు అధికారులు సంబంధిత సిబ్బంది గ్రామస్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్ హియరింగ్‌కు సంబంధించిన అంశాలను గ్రామస్థులకు వివరించారు. సంబంధిత ప్రక్రియలో



భాగంగా గ్రామస్థుల నుంచి అభ్యంతరాలు సూచనలు అభిప్రాయాలను స్వీకరించారు. ఓటర్ల జాబితా అర్హతలు నమోదైన వివరాలకు సంబంధించి ఏవైనా అభ్యంతరాలు లేదా మార్పులు ఉంటే వాటిని అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. గ్రామసభలో పాల్గొన్న అధికారులు ప్రజల సందేహాలను విని వారి నుంచి వచ్చిన అభ్యంతరాలు మరియు సూచనలను నమోదు చేసుకున్నారు. ప్రజలు తమ వివరాలను పరిశీలించుకుని అవసరమైన సవరణలు ఉంటే సంబంధిత అధికారులను సంప్రదించాలని తెలిపారు. గ్రామస్థులు కూడా గ్రామసభలో చురుకుగా పాల్గొని తమకు సంబంధించిన అంశాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల భాగస్వామ్యంతో ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన వివరాలను పారదర్శకంగా పరిశీలించేందుకు గ్రామసభ నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. మహమ్మదాపురం గ్రామంలోని 326, 327 పోలింగ్ కేంద్రాల పరిధిలో నిర్వహించిన ఈ గ్రామసభ ప్రశాంత వాతావరణంలో కొనసాగింది. సంబంధిత అధికారులు సిబ్బంది గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతా హి సేవ కార్యక్రమం

(జన సముద్రం న్యూస్) జగిత్యాల జిల్లా

మోరపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో స్వచ్ఛతా హి సేవ -- 2026 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్వచ్ఛ భారత్ అంశంపై వ్యాసరచన, చిత్రలేఖన పోటీలను నిర్వహించారు.

పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గ్రామ సర్పంచ్ కట్ట రాజేందర్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పరిశుభ్రత, పరిసరాల స్వచ్ఛత, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంగరాజం, వార్డు సభ్యులు కొక్కుల గణేష్, కే. తిరుపతి, సంకోజి



శారద శేఖర్, ఆరోగ్య సహాయకులు, ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తిలో గోలి శ్రీనివాసరెడ్డి జోరు

**•కపటం లేని మహారాజుగా గోలి శ్రీనివాసరెడ్డి**

**•శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పుంజుకున్న బిఆర్ఎస్ పార్టీ కలిసి వస్తున్న యువత,వచ్చే ఎన్నికలకు సిద్ధమైన కార్యకర్తలు**

**•రాష్ట్ర రాజకీయాలకే కెసిఆర్ అడుగుజాడలో ముందడుగు**

వెల్దండ,సెప్టెంబర్,20 (జనసముద్రం న్యూస్)

రాష్ట్ర రాజకీయాలలో తన వంతు కృషి చేయడమే కాకుండా,కల్వకుర్తి నియోజకవర్గంలో తన లెవెల్ లో బిఆర్ఎస్ పార్టీ ని బలోపేతం చేస్తున్న, రాష్ట్ర ఫుడ్



కమిషన్ చైర్మన్ గా గోలి శ్రీనివాసరెడ్డికి ఎనలేని ప్రజాదరణ లభిస్తుందని చెప్పుకోవచ్చు,ఆయనకు మండల స్థాయి సీనియర్ నాయకులు,యువ కార్యకర్తల మద్దతు అభిమానం ఎక్కువ ఉండటం ఆయన నాయకత్వానికి చిహ్నమని చాలామంది అభిప్రాయపడుతున్నారు, రాబోయే రోజులలో కల్వకుర్తి నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా చూడాలని చాలామంది అభిప్రాయపడుతున్నారు, ప్రస్తుతం ఉన్న అధికార పార్టీపై ప్రజలలో అసంతృప్తి ఎక్కువ రావడంతో గోలి శ్రీనివాసరెడ్డి ఎమ్మెల్యే కావాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు, ఆపద అన్నవారికి తమ వంతు సేవ చేయటం, పదవులు లేకున్నా పనులు చేసి పెడుతూ, తోటి వారినే కాకుండా గ్రామస్థాయి కార్యకర్తలకు సైతం మర్యాద ఇస్తూ కష్టాలు తెలుసుకుంటారనే అభిమానం ప్రజలలో దండిగానే ఉందని తెలుస్తుంది, పార్టీ అధిష్టానం పిలుపు మేరకు రాష్ట్ర రాజకీయాలలో తన వంతు కృషి చెయ్యటం పార్టీపై ఆయనకున్న ప్రేమ తెలుస్తుంది కెసిఆర్ అడుగుజాడల్లో నడుస్తూ ఆయన రాబోయే ఎన్నికలలో కల్వకుర్తి నుండి ఎమ్మెల్యేగా పోటీ చేయనున్నట్లు తెలుస్తుంది, ఇప్పటికే పూర్తిస్థాయిలో నియోజకవర్గాన్ని చుట్టూ ముడుతూ ప్రజల సమస్యల గురించి అడిగి తెలుసుకుంటూ తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారు,ఈ మేరకు ప్రతి ఒక్క కార్యకర్త బాధ్యతగా వ్యవహరిస్తూ పార్టీ బలోపేతానికి పాటుపడాలని గోలి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు

# ఘనంగా కుంకుమ పూజలు

**•పాల్గొన్న సుహాసినిలు**

జన సముద్రం న్యూస్ కోహెడ సెప్టెంబర్ 19:

(కోహెడ ప్రసాదరావు)

కరీంనగర్ బొమ్మనపల్లి గ్రామంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు వైభవోపేతంగా కొనసాగుతున్నాయి. సోమవారం రోజు వినాయక చవితి పర్వదినమున ప్రతిష్ఠించిన ఇక్కడి వినాయక విగ్రహం కు నిత్యం పూజాధి కార్యక్రమాలతో నవరాత్రి ఉత్సవాలు ఘనంగాను వైభవంగాను కొనసాగుతున్నాయి. శనివారం రోజున ఉదయం వినాయకునికి ప్రత్యేక పూజల తో పాటు గౌరీదేవికి కుంకుమార్చనలు నిర్వహించారు. పురోహితుడు డాక్టర్ రామక మోహన్ శర్మ ఆధ్వర్యంలో కుంకుమ పూజ కార్యక్రమంలో సుహాసినిలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆధ్యాత్మిక పరమైన వాతావరణంలో



ఉత్సవాలు పండుగ వాతావరణం మురిపిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ హరీష్, గ్రామ పెద్దలు లింగారెడ్డి తదితరుల ఆధ్వర్యంలో వినాయక ఉత్సవాలు కొనసాగుతుండగా మహిళలు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వినాయక చవితి పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి వెంకటేష్ గౌడ్

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి సెప్టెంబర్ 20

కూకట్పల్లి ఎల్లమ్మ బండ పరిసర ప్రాంతాల్లో వినాయక చవితి శుభసందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ మరియు శంషిగూడ డివిజన్ల పరిధిలోని పీజేఆర్ నగర్, మొగలమ్మ కాలనీ, జయశంకర్ కాలనీ, సాయి చరణ్ కాలనీ, మాధవినగర్, అనసూయమ్మ మహంకాళి నగర్, ఉజ్జయిని మహంకాళి నగర్, మొగలమ్మ కాలనీ, పీజేఆర్ నగర్ ఫేస్ 1, జయశంకర్ కాలనీ, ఆల్విన్ కాలనీ ఫేస్ 2, చక్రధరి కాలనీ, తులసి నగర్ 2, సాయి నగర్ వెస్ట్, చంద్రమ్మ నగర్ కాలనీలలో కాలనీ వాసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపాలను ఉమ్మడి అల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ సందర్శించి,



ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. అనంతరం వినాయక కమిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నసమారాధన కార్యక్రమాన్ని వెంకటేష్ గౌడ్ చేతులమీదుగా ప్రారంభించి, భక్తులకు అన్న ప్రసాదాలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆల్విన్ కాలనీ మరియు శంషిగూడ డివిజన్ ప్రజలందరూ



వినాయక చవితి పండుగను కలిసి కట్టుగా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని అన్నారు. ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, వినాయక కమిటీ సభ్యులు, కాలనీ వాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ పోషణ మాసంలో భాగంగా మోరపల్లిలో వివిధ కార్యక్రమాలు

(జనసముద్రం న్యూస్) జగిత్యాల జిల్లా

జగిత్యాల రూరల్ మండలంలోని మోరపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాలలో జాతీయ పోషణ మాసంలో భాగంగా ఆరోగ్యవంతమైన పిల్లల తల్లులు, పోషణ లోపం ఉన్న పిల్లల తల్లుల మధ్య అనుభవాల పంచుకునే సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆరోగ్యవంతమైన పిల్లల పెంపకం, పోషకాహారం, పిల్లల ఆరోగ్య పరిరక్షణపై తల్లులు తమ అనుభవాలను పరస్పరం పంచుకున్నారు. అనంతరం గర్భిణీ మహిళలకు సీమంతం, ఆరు నెలలు నిండిన చిన్నారులకు అన్నప్రాసన, మూడు సంవత్సరాలు నిండిన పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమాలను నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కట్ట రాజేందర్, ఉప సర్పంచ్ అగునూరి గంగరాజం, వార్డు సభ్యులు



కొక్కుల గణేష్, కుర్మా తిరుపతి, గ్రామ కార్యదర్శి హుమేరా, వైద్యురాలు అనూష, ఆరోగ్య కార్యకర్త శ్రీశైల, ఆరోగ్య కార్యకర్త శిరీష, సమగ్ర శిశు అభివృద్ధి సేవల పథకం పర్యవేక్షకురాలు లావణ్య, అంగన్వాడీ ఉపాధ్యాయులు సంకోజి పద్మారాణి, జమున, శైలజ, ఆశా కార్యకర్త హేమలత, గర్భిణీలు, చిన్నారుల తల్లులు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సేవా పక్వాడ్‌లో విద్యార్థులకు చేయూత

**•మల్లపురాజుపల్లి పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ**

జన సముద్రం న్యూస్ । నాంపల్లి, సెప్టెంబర్ 19:

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న సేవా పక్వాడ్ కార్యక్రమాల్లో భాగంగా నాంపల్లి మండలం మల్లపురాజుపల్లి ప్రాథమిక



పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. ఏపీవో వట్టికోటి రాములు సహకారంతో స్వామి వివేకానంద ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బీజేవైఎం నాంపల్లి మండల అధ్యక్షుడు నాంపల్లి సతీష్ విద్యార్థులకు బ్యాగులను అందజేశారు. ఈ సందర్భంగా నాంపల్లి సతీష్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ సేవలో నిరంతరం కృషి చేస్తూ భారతదేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు. విద్యార్థులకు అండగా నిలవడం వారిని ప్రోత్సహించడం సామాజిక బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పొలగోని శ్రీకాంత్ గౌడ్ బోల్గం శేఖర్ పొలగోని ముత్యాలు కలగోని జగన్ పంగ లింగస్వామి చరణ్ గౌడ్ శ్రీను సార్ రాజు సార్ పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గణనాథుని దర్శించుకున్న దావ వసంత సురేష్



(జనసముద్రం న్యూస్) జగిత్యాల జిల్లా

మోరుపల్లి గ్రామంలోని హనుమాన్ ఆలయంలో కొలువుదీరిన గణనాథుని జగిత్యాల జిల్లా తొలి జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు పొందారు.

ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో కలిసి పూజా కార్యక్రమంలో పాల్గొని, గ్రామ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ పత్తి రెడ్డి మైపాల్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మధుయాస్కీ, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి వర్గీయుల మధ్య తోపులాట

హైదరాబాద్: సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన.. జీవో నం.118 ప్రకారం ఇళ్ల క్రమబద్ధీకరణ ధ్రువపత్రాల జారీ కార్యక్రమంలో స్వల్ప ఉద్రిక్తత చోటు చేసుకుంది. స్థానిక ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, కాంగ్రెస్ నేత మధుయాస్కీ వర్గాల పరస్పర నినాదాలతో ఘర్షణ వాతావరణం నెలకొంది. కాంగ్రెస్ , బీఆర్ఎస్ శ్రేణుల మధ్య తోపులాట జరగడంతో పోలీసులు రంగంలోకి దిగి ఇరు వర్గాలను చెదరగొట్టారు. ధ్రువపత్రాల పంపిణీ కార్యక్రమానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, అజాహరుద్దీన్ హాజరయ్యారు.



# వెల్దండలో నూతన ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం.

•గ్రామస్తుల హర్షం.

వెల్దండ,సెప్టెంబర్,20(జనసముద్రం న్యూస్



వెల్దండ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ముందు ఏర్పాటు చేసిన నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. శ్రీరామ్ నగర్ కాలనీ పరిసర ప్రాంతాల్లో గత కొంతకాలంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుండటంతో, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, దీనిని దృష్టిలో ఉంచుకుని నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరు చేయించమని తెలిపారు. ఈ నూతన ట్రాన్స్‌ఫార్మర్ వల్ల విద్యుత్ సమస్యలు పూర్తిగా తొలగిపోయి, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అందుతుందని ఆయన అన్నారు. ప్రజల అవసరాల కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బస్సమోని శ్రీనివాస్, నాయకులు క్యాసరావు వెంకటయ్య, బయ్య మల్లయ్య, బాలరాజ్, ఎస్, శేఖర్ , ముదిగొండ రమేష్,పి దేవేందర్, యాదయ్య, సంతోష్ కుమార్, లేన్మన్ లక్ష్మణ్ , శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్పీ చేతుల మీదుగా ప్లంబర్ డ్రెస్ కోడ్ మరియు ఐడి కార్డ్ ఓపెనింగ్

జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 19





వెంకంపేటలో రాజన్న సిరిసిల్ల జిల్లా ప్లంబర్ శానిటరీ ట్రేడ్ టెక్నీషియన్ లో మీటింగ్ సాయి కృష్ణ ఫంక్షన్ హాల్ లో మూడో తారీఖు నాడు దీక్ష ఏడో తారీఖు ముగించిన సందర్భంగా దీక్షకు మద్దతు ఇచ్చిన కల్లూరి రాజుగారికి ధన్యవాదాలు తెలుపుతూ ఈరోజు మీటింగ్ కు ఇద్దరిని ఆహ్వానించడం జరిగింది. మేము పిలవగానే మాకు సహకరించిన డిఎస్పి నాగేంద్ర చారి గారికి మరియు కల్లూరి రాజు గారికి ధన్యవాదాలు తో పాటు మా యొక్క ప్లంబర్ ఐడి కార్డు మరియు డ్రెస్ కోడ్ వాళ్ళిద్దరి చేతుల మీదుగా ఓపెనింగ్ చేయడం జరిగింది మా యొక్క సమస్యల మీద అలాగే మేము మొన్న లేబర్ కార్డు మరియు డబుల్ బెడ్ రూమ్ సహకరిస్తున్న అధికారులకు మా యొక్క ప్లంబర్ ను అర్థం చేసుకున్న కలెక్టర్ గారు ఇల్లు లేని వాళ్లకు డబుల్ బెడ్ రూమ్ ఇందిరమ్మ ఇల్లు అర్హత కల్పిస్తామని ప్లంబర్ సోదరులకు భరోసా కల్పించారు అలాగే ఇక్కడ ప్లంబర్ సంఘానికి సిరిసిల్ల లో ఎక్కడ గుంట భూమున్న కనిపిస్తామని మరియు కమిషనర్ గారు ప్లంబర్ సోదరులందరికీ మండలాల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులు ప్లంబర్ కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది ప్లంబర్ తరపు న ధన్యవాదాలు చెప్పుకుంటూ ఈరోజు అధ్యక్షుల మాకు సహకరించి అధికారులకు మేమూ ఇరోజు కృతజ్ఞత గా మీటింగు నిర్వహించడం జరిగింది అధ్యక్షుని రాజ కుమార్ నమ్మకం పైన ఉంచి ప్లంబర్ మీటింగ్ విజయవంతం చేసుకోవడం జరిగింది ప్లంబర్ సోదరులు నాకున్న సమస్యల పైన ఏడు గ్యారెంటీ ల పైన అలాగే టెక్నీషియన్ గా గుర్తించాల్సింది అని ఆరోజు ఏడు రోజులపాటు నిరసన దీక్ష చేయడం జరిగింది ఇప్పటివరకు అధ్యక్షుడు రాజ్ కుమార్ మరియు దేవరాజు ముకుందం రాజేశం మరియు అజీము మహేందర్ చేతుల మీదుగా ప్లంబర్ సభ్యులకు ఐడి కార్డులు ఇవ్వడం జరిగింది

# డబ్బు రాజకీయాల జబ్బును వదిలిస్తాం..

•రాజ్యాధికారమే టీఆర్పీ అంతిమ లక్ష్యం..
•తీన్మార్ మల్లన్న పాదయాత్రను విజయవంతం చేద్దాం..
•బహుజనుల రాజ్యాధికారంతోనే సామాజిక తెలంగాణ.
•రాజ్యాధికార యాత్రకు మద్దతుగా బైక్ ర్యాలీ..
•జిల్లా అధ్యక్షులు మహేష్ వర్మ..

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 19,2026:



తెలంగాణ రాజ్యాధికార పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు మహేష్ వర్మ నాయకత్వంలో భీమారం మండల అధ్యక్షులు దెబ్బెట శంకర్, మండల ప్రధాన కార్యదర్శి తగరం రాజ్ కుమార్ ల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శనివారం రోజున ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీని విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మహేష్ వర్మ పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా ఈ ర్యాలీని ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు మహేష్ వర్మ మాట్లాడుతూ..

తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు తీన్మార్ మల్లన్న, రాజ్యాధికారమే లక్ష్యంగా రాజ్యాధికార పాదయాత్రని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. రాజ్యాధికార ఆవశ్యకతను ప్రజలకు వివరిస్తూ, ఎవరంతో వారికంత వాటా అందించేందుకు ఈ యాత్రను మంచిర్యాల జిల్లావ్యాప్తంగా కొనసాగిస్తున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాజ్యాధికారం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా పోరాటాలను కొనసాగించే దిశగా జిల్లా నాయకత్వం, మండల నాయకత్వం పనిచేస్తుందని స్పష్టం చేసారు. వచ్చేది బీసీల రాజ్యమే అని, తీన్మార్ మల్లన్న నాయకత్వంలోనే బహుజనుల రాజ్యాధికారాన్ని సాధిస్తామని ధీమా వ్యక్తం చేసారు. డబ్బు రాజకీయాల జబ్బును వదిలించి, ప్రజా రాజకీయాలను ప్రజలకు అందించేందుకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ పనిచేస్తుందని వివరించారు. ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపిస్తూ, ప్రజలను చైతన్యం చేస్తూ, రాజ్యాధికారం దిశగా అడుగులు వేస్తామని తెలిపారు. తీన్మార్ మల్లన్న నాయకత్వంలోనే రాజ్యాధికారం సాధిస్తామనే విషయాన్ని ప్రజలకు స్పష్టం చేసారు. బీసీ ఉద్యమాన్ని నీరు కార్చేందుకు దొరల్లదెగ్గర ఊడిగం చేస్తున్న కొంతమంది బీసీ ఉద్యమ ద్రోహులను ఉపేక్షించేది లేదని, రానున్న రోజుల్లో ప్రజలే వారికి బుద్ధి చెబుతారని హెచ్చరించారు. అగ్రవర్ణ నాయకుల రాజకీయ ఆధిపత్యాన్ని అంతం చేసి, రాజ్యాధికారాన్ని ప్రజలకు అందిస్తామని స్పష్టం చేసారు. తీన్మార్ మల్లన్న చేస్తున్న ఈ "రాజ్యాధికార యాత్రకి" మద్దతు తెలిపి, బహుజన వర్గాలు కలిసికట్టుగా ముందుకు రావాలని, రాజ్యాధికార సాధనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పడాల శివతేజ, మహమ్మద్ లతీఫ్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఐ.ఆర్, ప్రక్రియను వేగవంతం చేయాలి,

•మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు,

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 19, 2026:





ఎస్.ఐ.ఆర్, ప్రక్రియలో భాగంగా డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. శనివారం జిల్లాలోని హాజీపూర్ మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) వి. రాములు, మాట్లాడుతూ విచారణలు పూర్తైన కేసులకు సంబంధించిన డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను సకాలంలో పూర్తి చేసేందుకు అవసరమైతే సెలవు రోజుల్లోనూ కార్యాలయ సిబ్బంది విధులు నిర్వహించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న పనులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేసి, ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. అనంతరం హాజీపూర్ తహసీల్దార్‌తో కలిసి ముల్కల్ల గ్రామపంచాయతీ పరిధిలోని కొత్తపల్లి హామ్లెట్ సందర్శించి రీ-సర్వే ప్రక్రియ ప్రారంభంలో భాగంగా చేపడుతున్న గ్రామ సరిహద్దుల నిర్ధారణ పనులను పరిశీలించారు. గ్రామ సరిహద్దుల నిర్ధారణ, రీ-సర్వేకు సంబంధించిన పనులను నిబంధనల ప్రకారం సమన్వయంతో చేపట్టి, ప్రక్రియను సక్రమంగా ముందుకు తీసుకెళ్లాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా గణేష్ నిమజ్జన వేడుకలు.

జన సముద్రం న్యూస్,పినపాక నియోజకవర్గం ప్రతినిధి, సెప్టెంబర్ 19.





పినపాక మండలం, గోపాలరావుపేట గ్రామంలో పంచమ రాత్రులు ముగించుకొని వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని గ్రామస్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. బుస్సి తులసమ్మ జ్ఞాపకార్థంగ కుమారుడు బుస్సి శ్రీనివాసరావు - యశోద దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. తాగునీటి సదుపాయం బొలిశెట్టి ప్రభాకర్ కల్పించారు. స్వామివారికి జలగం వెంకన్న దంపతులు లడ్డు బాహాకరించడం జరిగింది. నిమజ్జన వేడుకల్లో భాగంగా గణపతి లడ్డు వేలంపాటలోరూ.14,000 లకు గోరంట్ల మహేష్ దంపతులు,కలశం రూ.3,500 లకు నాగుల రాజు దంపతులు దక్కించుకున్నారు. ఈ పూజా కార్యక్రమాల్లో గణేష్ ఉత్సవ కమిటీ కొంపెల్లి సంతోష్, గాడుదుల దిలీప్ కుమార్, వల్లెపు సంపత్, సూర నరసింహారావు, గంగరబోయిన రామకృష్ణ, ఊడుగుల రామచంద్రు, అనిపెద్ది బ్రదర్స్ (జంజం బ్రదర్స్), రేసు కోటేశ్వరరావు, డొంకెన సాంబశివరావు , గాడిదల లింగమల్లు, గాడుదుల సతీష్ ,కోరం భూషణం, నర్రా ఉమేష్, జలగంఅశోక్, శ్రీను, పురుషోత్తం, కొంపెల్లి మల్లేష్ , చిన్న నాగేష్ , ఊడుగుల వెంకటేష్, తదితరుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. చిన్నా పెద్దల సమక్షంలో డప్పు సప్పుళ్ల నడుమ దారెల్లి చిరంజీవి డీజే పాటలకు చిందులు వేస్తూ విఘ్నేశ్వరుడి నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# భీమారం మండల స్థాయి సమీక్ష సమావేశం,





జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 19, 2026:

భీమారం మండల స్థాయి సమీక్ష సమావేశాన్ని భీమారం మండల ఎంపీడీవో కార్యాలయంలో శనివారం రోజున నిర్వహించారు, భీమారం మండలం స్థాయి సమీక్ష సమావేశానికి మంచిర్యాల జిల్లా వ్యవసాయ అధికారి భీమారం మండల ప్రత్యేక అధికారి సురేఖ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు, ఈ సమీక్ష సమావేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల పై వివిధ శాఖల అధికారులు వారి శాఖలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వం ప్రవేశపెడుతున్న కార్యక్రమాలపై సభలో చదివి వినిపించారు, ఈ సందర్భంగా భీమారం మండల స్థాయి సమీక్ష సమావేశంలో సర్పంచులు దాసరి మణిదీప్, మడే మల్లేష్, అధికారుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు, గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై తమకు సమాచారం ఇవ్వకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అలాంటి అధికారులపై చర్యలు తీసుకోవాలని, కోరారు, భీమారం మండలం ప్రత్యేక అధికారి సురేఖ, మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తమ పరిధిలోని అంశాలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, ఏదైనా సమస్యలు ఎదురైతే వెంటనే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేయాలని సూచించారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీణ, తహసిల్దార్ ఏం. సదానందం, వ్యవసాయ అధికారి ఏ. సుధాకర్, ఐకెపి ఎపిఎం గడ్డం శ్రీనివాస్ గౌడ్, మండల విద్యాధికారి శ్రీనివాసరావు, హౌసింగ్ ఏ ఈ, రుచిత, ఇరిగేషన్ ఏ ఈ నాగ శిల్ప, వివిధ గ్రామాల సర్పంచులు దుర్గం తిరుపతి, ఆకు దారి వీరయ్య, మాడే మల్లేష్, చేగొండ కుమార్, దాసరి మణిదీప్, పోతాం సమ్మన్న, దర్శనాల ప్రమీల, పెద్దల రూప, పాల్గొన్నారు

# మండల గ్రంథాలయాన్ని పరిశీలించిన చైర్మన్ పసుపులేటి వీరబాబు.





జన సముద్రం న్యూస్ ,పినపాక నియోజకవర్గం ప్రతినిధి, సెప్టెంబర్ 19.

శిథిలావస్థకు చేరిన గ్రంథాలయ భవనానికి ఐటీడీఏ నిధుల ద్వారా సుమారు 30 లక్షల రూపాయలతో నూతన భవనానికి త్వరలో స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని జిల్లా గ్రంధాలయ సంస్థల చైర్మన్ పసుపులేటి వీరబాబు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,పినపాక మండలంలో శనివారం పర్యటనలో భాగంగా గ్రంథాలయ భవనాన్ని చైర్మన్ పసుపులేటి వీరబాబు, సెక్రటరీ కరుణ కుమారి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గోడిశాల రామనాథం తో కలిసి పరిశీలించిన అనంతరం గ్రంథాలయ చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థులు, యువత, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు అనువైన వాతావరణం కల్పించేలా ఆధునిక సౌకర్యాలతో గ్రంథాలయ భవనాన్ని నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం గ్రంథాలయ ఆవరణలో స్థానిక సర్పంచ్ అరిగెల అలివేలు, ఉప సర్పంచ్ బోడ తిరుపతయ్య తో కలిసి మొక్కలను నాటడం జరిగింది. నూతన గ్రంథాలయ భవనం అందుబాటులోకి వస్తే పుస్తక పఠనంతో పాటు పోటీ పరీక్షల అభ్యర్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని , పాఠకుల అవసరాలకు అనుగుణంగా పుస్తకాలు, దినపత్రికలు, మ్యాగజైన్లు, డిజిటల్ వనరులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, పుస్తక ప్రియులు కోరుతున్నారు. నిధులు మంజూరైన వెంటనే భవన నిర్మాణ పనులు ప్రారంభించి, త్వరితగతిన పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఈ పర్యటనలో లైబ్రేరియన్ రుక్మిణి, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ క్రాప్ సర్వేలో రైతులు పంట వివరాలు నమోదు చేసుకోవాలి

ఎల్కతుర్తి సెప్టెంబర్ 19 (జనసముద్రం)



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని సమస్త గ్రామాల రైతులు ప్రభుత్వం చేపట్టిన డిజిటల్ క్రాప్ సర్వేలో తమ వానాకాలం పంటల వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని వ్యవసాయ అధికారులు సూచించారు. డిజిటల్ క్రాప్ సర్వేలో పంటల వివరాలు నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే ధాన్యం విక్రయించడంతో పాటు పత్తిని సీసీఐకి విక్రయించే అవకాశం ఉంటుందని తెలిపారు. అందువల్ల మండలంలోని రైతులందరూ సర్వేకు సహకరించి తమ పంట వివరాలను తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని కోరారు. ఎల్కతుర్తి మండలంలోని 13 రెవెన్యూ గ్రామాల్లో 13 మంది క్రాప్ సర్వే వాలంటీర్లు పంటల వివరాలను నమోదు చేస్తున్నారని అధికారులు తెలిపారు. రైతులు సంబంధిత క్రాప్ సర్వే వాలంటీర్లకు సహకరించి తమ పొలాల్లో సాగు చేస్తున్న పంటల వివరాలను నమోదు చేయించుకోవాలని సూచించారు. ఇందులో భాగంగా శనివారం ఎల్కతుర్తి రెవెన్యూ గ్రామ పరిధిలోని చింతలపల్లి, పెంచికల్‌పేట, సూరారం గ్రామాల్లో డిజిటల్ క్రాప్ సర్వే జరుగుతున్న తీరునుఅధికారులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు పున్నం చందర్, బాబు, క్రాప్ సర్వేయర్లు, రైతులు పాల్గొన్నారు.

# పింఛన్ దరఖాస్తుదారుల పరిశీలన ప్రారంభం.

జన సముద్రం న్యూస్ ,పినపాక నియోజకవర్గం ప్రతినిధి, సెప్టెంబర్ 19.



పినపాక మండలం, భూపాలపట్నం గ్రామంలో శనివారం కొత్తగా చేయూత పింఛన్‌కు దరఖాస్తు చేసుకున్న వారి వివరాల వెరిఫికేషన్ నిర్వహించారు. పీఆర్ ఏఈ వంశీ, సర్పంచ్ స్వప్న, ఉపసర్పంచ్ శిరీషతో కలిసి ఇంటింటి సర్వే చేపట్టారు. దరఖాస్తుదారుల అర్హత, కుటుంబ పరిస్థితులు, సంబంధిత వివరాలను పరిశీలించారు. వెరిఫికేషన్ ప్రక్రియలో భాగంగా అధికారులు ఇంటివద్దే వివరాలు నమోదు చేస్తున్నట్లు పీఆర్ ఏఈ వంశీ తెలిపారు. అర్హులైన వారికి పింఛన్ అందేలా ప్రక్రియ కొనసాగుతోందన్నారు . వెరిఫికేషన్ సమయంలో ఎవరికి ఎటువంటి నగదు చెల్లించవద్దని ఈ సందర్భంగా ఎంపీడీవో సంకీర్త్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ అరుణ శ్రీ, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలోని 4వ వార్డులో మతసామరస్యానికి ప్రతీకగా వినాయక నిమజ్జనం...

●పెద్ద ఎత్తున పాల్గొన్న హిందూ ముస్లిం సోదరులు..

**దామరచర్ల మండలం.సెప్టెంబర్ 19.(జనసముద్రం న్యూస్):**



మండల కేంద్రంలోని 4వ వార్డులో మతసామరస్యానికి ప్రతీకగా వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు,మతసామరస్యం అంటే మాటలలో చెప్పడం కాదు ఆచరణలో చూపించడమేనని నాలుగవ వార్డు ప్రజలు చాటిచెప్పారు,వినాయక నిమజ్జన వేడుకలలో హిందూ,ముస్లిం సోదరులు పరస్పరం పాల్గొని సోదర భావం గౌరవానికి అద్దం పట్టారు,మతాలకు అతీతంగా సాగిన నిమజ్జన వేడుకలు వార్డులో నెలకొన్న సామాజిక ఐక్యతకు నిదర్శనంగా నిలిచాయి,వినాయక విగ్రహాన్ని నిమజ్జనానికి భక్తి శ్రద్దలతో ఊరేగింపుగా వెళుతున్న సమయంలో వివిధ వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు,ముస్లిం సోదరులు సైతం నిమజ్జన కార్యక్రమంలో భాగస్వాములై హిందూ సోదరులకు సహకరించారు,పరస్పరం ఆత్మీయంగా పలకరించుకుంటూ ఆనందోత్సాహాల మధ్య నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు,దీనితో నాలుగవ వార్డులోని హిందూ ముస్లిం ఐక్యత స్ఫూర్తి మండలంలోని చర్చానియశగా మారింది,అనంతరం యువజన నాయకులు బైరం గోపి,షైక్ రఫీ భాయ్ వినాయకునిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడుతూ పండుగలు మతాల మధ్య దూరాలను పెంచేవిగా కాకుండా మనుషులను దగ్గర చేసే వేదికలుగా ఉండాలని నాలుగవ వార్డులో ఈ సంవత్సరమే కాకుండా ప్రతి సంవత్సరం కూడా వినాయక ఉత్సవాలు ఘనంగా నిర్వహించి నిమజ్జన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున హిందూ,ముస్లింలు కలిసి నిర్వహించడం తమ ప్రాంతంలో ఉన్న సోదర భావానికి ప్రత్యక్ష నిదర్శనమని మతాలు వేరైనా మనమంతా సోదర భావంతో ఉండాలని ఒకరి పండుగను మరొకరు గౌరవించుకోవడం మరియు కష్టసుఖాల్లో పరస్పరం అండగా ఒకరినొకరు నిలబడాలని సమాజంలో శాంతి సౌభ్రాతృత్వం కొనసాగాలంటే పరస్పర గౌరవం అవగాహన అత్యంత అవసరమని అన్ని వర్గాల ప్రజలు కలిసికట్టుగా ముందుకు సాగితే ప్రాంత అభివృద్ధితో పాటు ప్రశాంత వాతావరణం మరింత బలోపేతం అవుతుందని ముఖ్యంగా యువత మతసామరస్యాన్ని సామాజిక బాధ్యతను చాటే కార్యక్రమాల్లో ముందుండటం సానుకూల పరిణామమని విభేదాలకు చోటు లేకుండా యువత ఐక్యతకు వారధిగా నిలవాలని అన్నారు,అలాగే ఎలినినో ప్రభావంతో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు తొలగి పంటలు సమృద్ధిగా ఉండాలని రైతుల కుటుంబాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని అలాగే మండల ప్రజలు వినాయక నిమజ్జన వేడుకలను భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు.ఇట్టి కార్యక్రమంలో హిందూ సోదరులు,ముస్లిం సోదరులు,భక్తులు,గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వినాయక మండపంలో ఘనంగా వినాయక చవితి వేడుకలు

●భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు..
కొండ లక్ష్మణ్ దాతృత్వంతో
మహా అన్నదానం

**(జన సముద్రం న్యూస్) జగిత్యాల జిల్లా**



జగిత్యాల పట్టణంలోని వినాయక మండపాల్లో వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కె.ఎల్. గ్రూప్ ఆఫ్ సంస్థల అధినేత కొండ లక్ష్మణ్ ఆధ్వర్యంలో వినాయక మండపంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా గణనాథుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి అనంతరం మహా హారతి చేపట్టారు. భక్తులకు తీర్థప్రసాదాల పంపిణీతో పాటు దాత కొండ లక్ష్మణ్ సహకారంతో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో యువకులు కిట్టు, సంజయ్, అజయ్, విజయ్, గంగాధర్, వినీత్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కొండ లక్ష్మణ్ మాట్లాడుతూ గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు

# ప్రభుత్వాసుపత్రిలో ఘనంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

**గోకవరం. జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 19.**





తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రి ప్రధాన వైద్యురాలు రామలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు పిట్ట అరుణ్, అల్లాడ అరుణకుమారి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఆసుపత్రి ఆవరణలో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టి, పరిశుభ్రతతో పాటు ప్రకృతి పరిరక్షణపై అవగాహన కల్పించారు. ప్రజలు, ఆసుపత్రి సిబ్బంది పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.
అభివృద్ధి కమిటీ సభ్యులు మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర--స్వర్ణాంధ్ర లక్ష్య సాధనలో భాగంగా ప్రతి నెలా ఒకసారి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. పరిశుభ్రమైన పరిసరాలు, ప్రకృతి పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంచడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో డాక్టర్ ఝాన్సీ రాణి, డాక్టర్ వైశాలి, హెడ్ నర్స్ విమల, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోషణ మాస ఉత్సవాల్లో అవగాహన కార్యక్రమం.

**జన సముద్రం న్యూస్,పినపాక నియోజకవర్గం ప్రతినిధి, సెప్టెంబర్ 19.**



పినపాక మండలం,ఉప్పాక గ్రామపంచాయతీలో పోషణ మాస ఉత్సవాల సందర్భంగా సెక్టార్ సూపర్‌వైజర్ కె. అనురాధ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆరోగ్యవంతమైన పిల్లల తల్లులు, పోషణ లోపం ఉన్న పిల్లల తల్లుల మధ్య అనుభవాల పంచుకునే కార్యక్రమాన్ని నిర్వహించారు.పిల్లలకు పోషకాహారం అందించడం, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, ఇంటివద్ద పాటిస్తున్న మంచి పోషణ పద్ధతులు, పిల్లల ఆరోగ్యం--పరిశుభ్రతపై తల్లులకు అవగాహన కల్పించారు. పోషణ లోపం ఉన్న పిల్లల తల్లులకు అవసరమైన సూచనలు, కౌన్సెలింగ్ అందించడంతో పాటు, అవసరమైన పిల్లలను ఆరోగ్య, పోషణ సేవలకు అనుసంధానం చేసే అంశాలపై వివరించారు.ఈ సందర్భంగా తల్లులు తమ పిల్లల పోషణకు సంబంధించి పాటిస్తున్న పద్ధతులు, అనుభవాలను పరస్పరం పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం సుభద్ర, పాఠశాల సిబ్బంది, పిల్లల తల్లులు, విద్యార్థులు, అంగన్‌వాడీ టీచర్లు రమాదేవి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా సవరణకు మరో అవకాశం : తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి.

**జన సముద్రం న్యూస్,పినపాక నియోజకవర్గం ప్రతినిధి, సెప్టెంబర్ 19.**



ఓటర్ల జాబితాలో కొత్తగా పేర్ల నమోదు, పేర్ల మార్పులు, చేర్పులు, తొలగింపులకు సంబంధించిన దరఖాస్తుల స్వీకరణ తీరును తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు.శనివారం పినపాక మండలం,
ఏడూళ్ల బయ్యారం గ్రామపంచాయతీ కార్యాలయంలో కొనసాగుతున్న ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు అయ్యేలా సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఓటర్ల వివరాల్లో ఎలాంటి తప్పులు లేకుండా దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైన సవరణలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడూళ్ల బయ్యారం పంచాయతీ కార్యదర్శి సంధ్య, బీఎల్‌ఓ జి.రమాదేవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మీసేవ, సీఎస్‌సీల్లో ఎరువుల బుకింగ్ సదుపాయం

**ఎల్కతుర్తి సెప్టెంబర్ 19 (జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి




మండలంలోని రైతుల సౌకర్యార్థం మీసేవ, కామన్ సర్వీస్ సెంటర్ల (సీఎస్‌సీ) ద్వారా ఎరువులను బుక్ చేసుకునే అవకాశం కల్పించినట్లు మండల వ్యవసాయ అధికారి తెలిపారు.కేంద్ర ప్రభుత్వం సెంట్రల్ ఫర్టిలైజర్ యాప్ ద్వారా ఎరువుల బుకింగ్ సదుపాయం కల్పించినప్పటికీ, కొందరు రైతులు యాప్‌లో బుకింగ్ చేసుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అనువుగా మీసేవ, సీఎస్‌సీలలో ఎరువుల బుకింగ్ సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు.రైతులు సమీపంలోని మీసేవ లేదా సీఎస్‌సీ కేంద్రాలకు వెళ్లి ఎరువులను బుక్ చేసుకోవచ్చని, ఇందుకు రూ.15 ఛార్జీ చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు.రైతులందరూ ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కోరారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న భాగ్యలక్ష్మి టీచర్

●సాయిరెడ్డిగూడ పాఠశాలకు సమయపాలనతో ఆదర్శంగా నిలుస్తున్న ఉపాధ్యాయురాలు

**కందుకూరు న్యూస్ (సెప్టెంబర్ 19)జనసముద్రం**




విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు సమయపాలనకు ప్రాధాన్యతనిస్తూ విధులు నిర్వహిస్తున్న సాయిరెడ్డిగూడ పాఠశాల ఉపాధ్యాయురాలు భాగ్యలక్ష్మికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించింది.
పాఠశాల సమయం ఉదయం 9:00 గంటలకు ప్రారంభం కావాల్సి ఉండగా, భాగ్యలక్ష్మి టీచర్ ప్రతిరోజూ 8:45 గంటలలోపే పాఠశాలకు చేరుకుని విధులకు హాజరవుతున్నారని స్థానికులు, విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. సమయపాలనతో పాటు విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతూ బోధన అందిస్తున్న ఆమె సేవలను గుర్తించి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుతో సత్కరించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# వినాయక నవరాత్రుల ముగింపు సందర్భంగా నిర్వహించనున్న వినాయక నిమజ్జన కార్యక్రమానికి సంబంధించి చింత చెరువు వద్ద చేపడుతున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్ గార్లతో కలిసి మున్సిపల్ చైర్‌పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ పరిశీలించారు.

**జగిత్యాల జిల్లా (జనసముద్రం న్యూస్)**





ఈ సందర్భంగా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో చేపడుతున్న పారిశుద్ధ్య పనులు, విద్యుత్, తాగునీరు, నిమజ్జన ప్రదేశంలో మౌలిక వసతులు, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాల గురించి చైర్‌పర్సన్ అధికారులు, కలెక్టర్ మరియు ఎస్పీకి వివరించారు.
నిమజ్జన కార్యక్రమం సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సత్య ప్రణవ్, కౌన్సిలర్లు బొల్లారపు స్వప్న గిరిధర్, బదుగు పద్మ రాజేందర్, జుంబర్తి గంగాలక్ష్మి రాజ్ కుమార్, సీఐ కరుణాకర్, ఫైర్, విద్యుత్, మత్స్య, ఆర్‌అండ్‌బీ తదితర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బొల్లంపల్లిలో చేయూత పెన్షన్ల పరిశీలన..

●అర్హులందరికీ పెన్షన్ అందేలా చర్యలు

**వెల్దండ,సెప్టెంబర్,20(జనసముద్రం న్యూస్)**

వెల్దండ మండలం బొల్లంపల్లి గ్రామపంచాయతీలో గ్రామ సర్పంచ్ సత్తూరి ప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో చేయూత



పెన్షన్ల వెరిఫికేషన్ ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్, ఇరిగేషన్ ఏఈ మాల్యా నాయక్ పాల్గొని నూతన చేయూత పెన్షన్ల కోసం వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు.అర్హత కలిగిన లబ్ధిదారులందరికీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం పెన్షన్ అందేలా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి అన్నపూర్ణ, వార్డు సభ్యులు ధన్సింగ్ నాయక్, అందోజు శిరీష శ్రీనివాసచారి, మాజీ వార్డు సభ్యులు మండలి వెంకటయ్య, చక్రపాణి.వినోద్. పరమేష్. తదితరులు పాల్గొన్నారు.

# గుండె జబ్బుతో బాధపడుతూ పురుగుల మందు తాగి వృద్ధురాలి మృతి

**ఎల్కతుర్తి సెప్టెంబర్ 19(జనసముద్రం)**



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం కేశవపూర్ గ్రామానికి చెందిన అబ్బనవెన ఎల్లమ్మ (75) గుండె సంబంధిత అనారోగ్యంతో బాధపడుతూ పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ మృతి చెందారు.పోలీసుల వివరాల ప్రకారం.. ఎల్లమ్మ కొంతకాలంగా గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు.ఇటీవల గుండె జబ్బు తీవ్రం కావడంతో గుండెకు నీరు చేరి ఆయాసం పెరిగినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ క్రమంలో జీవితంపై విరక్తి చెంది ఈ నెల 18న ఉదయం 6 గంటల సమయంలో ఇంట్లో గుర్తుతెలియని పురుగుల మందు తాగారు. అనంతరం కుటుంబ సభ్యులకు విషయం తెలియజేయడంతో వెంటనే వరంగల్ ఎంజీఎం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అదే రోజు సాయంత్రం 6.50 గంటలకు ఎల్లమ్మ మృతి చెందినట్లు డ్యూటీ వైద్యులు కుటుంబ సభ్యులకు తెలిపారు.మృతురాలి కుమార్తె ముల్కలపెల్లి స్వరూప ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎల్కతుర్తి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# ‘గుడ్ బాయ్స్’ మోషన్ పోస్టర్ రిలీజ్..
# క్రేజీ గ్యాంగ్‌కు లీడ్‌గా వెన్నెల కిశోర్

ప్రముఖ కమెడియన్, నటుడు వెన్నెల కిశోర్ పుట్టినరోజు సందర్భంగా ‘గుడ్ బాయ్స్’ మేకర్స్ .. ఈ సినిమా ఎంటర్‌టైనింగ్ మోషన్ పోస్టర్‌తో పాటు ఫస్ట్ లుక్ పోస్టర్‌ను అధికారికంగా విడుదల చేశారు. రాఘవ్ కథను అందిస్తూ డైరెక్ట్ చేస్తోన్న ఈ సినిమాను సూర్య గుణ్ణం, వివేక్ ఇనంపూడి, నవ్య శశాంక్ కనకమేడల నిర్మిస్తున్నారు. ఫస్ట్ లుక్ చూస్తుంటే ‘గుడ్ బాయ్స్’ సినిమా ఫుల్ కామెడీ, కడుపుబ్బా నవ్వించే సన్నివేశాలు, ఊహించని అడ్వెంచర్లతో ప్రేక్షకులను మెప్పించబోతున్నట్లు తెలుస్తోంది. ఇందులో వెన్నెల కిశోర్ ఓ క్రేజీ గ్యాంగ్‌ను లీడ్ చేస్తూ తనదైన కామెడీతో అలరించనున్నారు.

ఇటీవల ఈ చిత్రం నుంచి విడుదలైన ‘కజిన్స్ ఆర్ కమింగ్’ ప్రమోషనల్ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన సంగతి తెలిసిందే. సినిమాలోని ప్రధాన నటీనటులతో రూపొందించిన ఈ వీడియోలోని ఫన్నీ సన్నివేశాలు, విభిన్నమైన క్యారెక్టర్లు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఇప్పుడు విడుదలైన మోషన్ పోస్టర్ సినిమాపై ఆసక్తిని మరింత పెంచుతోంది. ఇందులో మొత్తం గ్యాంగ్‌ను స్టైలిష్‌గా, ఫుల్ గందరగోళంగా ఉన్న సెటప్‌లో పరిచయం చేశారు. ‘వీళ్లు హీరోలు కాదు.. అసలు హీరోలకు దగ్గరగా కూడా రారు. కానీ విలన్లను ఎదుర్కొనేంత పిచ్చి ఉన్నవాళ్లు మాత్రం వీళ్లే’ అనే ట్యాగ్‌లైన్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ ఒక్క లైన్‌తోనే సినిమా ఎంత ఫన్‌ఫుల్‌గా, వెరైటీగా ఉండబోతుందో అర్థమవుతోంది.

టాలవుడ్‌లో తన కామెడీతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న వెన్నెల కిశోర్ మరోసారి తనదైన కామెడీ టైమింగ్, స్క్రీన్ ప్రెజెన్స్‌తో ఆకట్టుకుంటున్నారు. మోషన్ పోస్టర్‌లో ఆయన చుట్టూనే మొత్తం సందడి, గందరగోళం కనిపిస్తోంది. దీన్ని బట్టి ఆయన పాత్ర నవ్వులు పంచడంతో పాటు, అందరికీ నచ్చేలా, ఎప్పుడు ఏం చేస్తాడో ఊహించలేని విధంగా ఉండబోతున్నట్లు తెలుస్తోంది. వెన్నెల కిశోర్‌తో పాటు మంచి టాలెంట్ ఉన్న నటీనటుల బృందం ఉండటంతో ‘గుడ్ బాయ్స్’ ఫుల్ ఎంటర్‌టైనర్‌గా అలరించేందుకు సిద్ధమవుతోంది. ఊహించని స్టైల్లో ఉండే కామెడీ, గందరగోళం కలగలిసి ఈ సినిమా ప్రేక్షకులకు కావాల్సిన వినోదాన్ని అందించనుంది.

ఈ సినిమాలో వెన్నెల కిశోర్, శృతి సోధి, రవి రాజా, వివా హర్ష, వామ్సీ గౌడ్, గుండు సుదర్శన్, జోషి జోష్ క్రియేషన్స్, హైపర్ ఆది, రఘుబాబు, కిరణ్ మాచా, ఢీ పండు, రమణ భార్గవ్, అశ్విని అయ్యలూరు తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఎనర్జిటిక్ మోషన్ పోస్టర్ ఇప్పటికే సినీ ప్రియుల్లో ఆసక్తిని పెంచింది. పోస్టర్‌లోని వెరైటీ లుక్, కలర్‌ఫుల్ ప్రజెంటేషన్, ఎంటర్‌టైనింగ్ కాన్సెప్ట్ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. దీంతో ‘గుడ్ బాయ్స్’ సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి.

రాఘవ్ కథను అందించి దర్శకత్వం వహిస్తోన్న ‘గుడ్ బాయ్స్’.. నవ్వులు, స్నేహం, ఫుల్ కామెడీతో ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందించే కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతోంది. ఈ సినిమాకు గౌతమ్ గోవిందరాజన్ సినిమాటోగ్రాఫర్‌గా, శ్రీచరణ్ పాకాల సంగీత దర్శకుడిగా, సీనియర్ ఎడిటర్ మార్తాండ్ కె. వెంకటేష్ ఎడిటర్‌గా పనిచేస్తున్నారు.




సూర్య గుణ్ణం, వివేక్ ఇనంపూడి, నవ్య శశాంక్ కనకమేడల నిర్మిస్తున్న ఈ సినిమాకు అర్జున్ రాజా దాసరాజు సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. వెన్నెల కిశోర్‌లోని పూర్తి కామెడీ యాంగిల్‌ను, ఆయన మార్క్ ఎంటర్‌టైన్‌మెంట్‌ను ప్రేక్షకులకు అందించేలా ‘గుడ్ బాయ్స్’ ఫుల్ ఫన్‌తో కూడిన ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది.

**నటీనటులు:**

వెన్నెల కిషోర్, శృతి సోధి, రవి రాజా, వైవా హర్ష, వామ్సీ గౌడ్, గుండు సుదర్శన్, జోషి జోష్ క్రియేషన్స్, హైపర్ ఆది, రఘుబాబు, కిరణ్ మచ్చ, ఢీ పండు, రమణ భార్గవ్, అశ్విని అయలూరు తదితరులు

**సాంకేతిక వర్గం:**

రచన, దర్శకత్వం: రాఘవ్
నిర్మాతలు: సూర్య గుణ్ణం, వివేక్ ఇనంపూడి, నవ్య శశాంక్ కనకమేడల
కో ప్రొడ్యూసర్: అర్జున్ రాజా దాసరాజు
సినిమాటోగ్రఫీ: గౌతమ్ గోవింద్రాజన్
సంగీతం: శ?రీచరణ్ పాకాల
ఎడిటర్: మార్తాండ్ కె.వెంకటేశ్
పి.ఆర్.ఒ: వంశీ కాకా
మార్కెటింగ్: హౌస్‌ఫుల్ మీడియా

# నటకిరిటీ రాజేంద్ర ప్రసాద్ చేతులు మీదుగా ‘ముగ్గురు కోతులు’ చిత్రం నుంచి ‘కోకో కొకొరొకో’ పాట విడుదల





జీఎస్ఆర్ క్రియేషన్స్ సమర్పణలో, స్కై ఫ్లేర్ నెట్‌వర్క్స్ సహ సమర్పణలో శోభారాణి గరిమెల్ల నిర్మాణంలో కార్తీక్ గరిమెల్ల తెరకెక్కించిన చిత్రం ‘ముగ్గురు కోతులు’. ఈ మూవీలో తేజ కొండపల్లి, గణేష్ బొడ్డ, దేవాన్ష్ ముఖ్య పాత్రలను పోషించగా.. వర్షిక పాశం హీరోయిన్‌గా నటించారు. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్, పాటలు అన్నీ కూడా ఆడియెన్స్‌లో ఇంట్రెస్ట్‌ను క్రియేట్ చేశాయి. తాజాగా మాస్ ఆడియెన్స్‌కి నచ్చే మంచి ఐటం నంబర్‌ను విడుదల చేశారు.

నటకిరిటీ రాజేంద్ర ప్రసాద్ ‘ముగ్గురు కోతులు’ చిత్రం నుంచి ‘కో కో కొకొరొకో’ అంటూ సాగే స్పెషల్ ఐటం సాంగ్‌ను రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన ‘ముగ్గురు కోతులు’ చిత్ర బృందానికి తన బెస్ట్ విషెస్ తెలియజేశారు. సినిమా మంచి విజయం సాధించాలని ఆకాంక్షించారు.

‘కోకో కొకొరొకో’ అంటూ సాగే ఈ పాటకు జగదీష్ అందించిన సాహిత్యం ఎంతో క్యాచీగా ఉంది. సుహాస్ ఇచ్చిన బాణీ అయితే శ్రోతల్ని ఇట్టే ఆకట్టుకునేలా ఉంది. లాస్య ప్రియ ఆలపించిన పాట కుర్రకారుకి ఇన్ స్టంట్‌గా ఎక్కేసేలా ఉంది. ఈ సాంగ్‌లో ముగ్గురు హీరోలు, వారితో పాటు స్టెప్పులు వేసిన నటీమణి, ఆమె అందాలు హైలెట్ కానున్నాయి. వినోద్, రఘు, సాయి కంపోజ్ చేసిన ఈ పాట థియేటర్లో బ్లాస్ట్ కానుంది.

ఎస్. సుహాస్ సంగీతాన్ని అందిస్తున్న ఈ సినిమాకు రాజ్ నోముల కెమెరామెన్‌గా, జమీర్ షేక్ ఎడిటర్‌గా వర్క్ చేస్తున్నారు. మ్యూజికల్ ప్రమోషన్స్‌లో భాగంగా విడుదల చేస్తున్న ప్రతీ పాట శ్రోతల్ని ఆకట్టుకుంటోంది. మున్ముందు మరిన్ని ఆసక్తికరమైన అప్డేట్స్‌తో ప్రేక్షకులను అలరించేందుకు చిత్ర బృందం రెడీగా ఉంది.

నటీనటులు:
తేజ కొండపల్లి, గణేష్ బొడ్డ, దేవాన్ష్, వర్షిక పాశం తదితరులు
సాంకేతిక బృందం:
సమర్పణ : జీఎస్ఆర్ క్రియేషన్స్
సహ సమర్పణ : స్కై ఫ్లేర్ నెట్‌వర్క్స్
నిర్మాత : శోభారాణి గరిమెల్ల
దర్శకుడు : కార్తీక్ గరిమెల్ల
కెమెరా : రాజ్ నోముల
సంగీతం : ఎస్. సుహాస్
ఎడిటింగ్ : జమీర్ షేక్
పీఆర్వో : సాయి సతీష్

# పెళ్లి.. వ్యామోహం.. ప్రేమ.. కుట్ర:
# ఆస్కార్ సినిమా స్టోరీ ఇది





ఆస్కార్ పురస్కారాల కోసం ‘ఉత్తమ అంతర్జాతీయ ఫీచర్ ఫిల్మ్’ విభాగంలో భారత్ తరపున అధికారికంగా ఎంపికై ఆశ్చర్యపరిచింది మరాఠీ చిత్రం ‘గోంధల్’ (+శీఅస్త్రుశ్రీ). ‘ధురంధర్’ లాంటి భారీ చిత్రాలను వెనక్కునెట్టి మరీ ఈ అవకాశాన్ని సొంతం చేసుకోవడంతో, ఈ సినిమా అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ సందర్భంగా ఇందులోని కథాకథనాలు, ప్రత్యేకతల గురించి చర్చ జరుగుతోంది. మరి వాటి గురించి తెలుసుకుందామా!

గోంధల్ అనేది మరాఠీ గ్రామీణ సంస్కృతితో ముడిపడిన ఓ సంప్రదాయ ప్రదర్శన. శుభకార్యం జరుగుతున్న ఇళ్లలో రాత్రి మొత్తం గోంధల్ కళాకారులు కాగడాలు పట్టుకొని దేవుడిని ఆహ్వానిస్తూ, పాటలు పాడటం, నృత్యాలు చేయడం ఆనవాయితీ. అయితే మరాఠీలో గోంధల్ అనే పదానికి గందరగోళం అనే అర్థం కూడా ఉంది. ఓ గ్రామంలో గోంధల్ నేపథ్యంలో జరిగే కథతో దర్శకుడు సంతోష్ దావఖర్ ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ఒక ఊరిలో సంబరాలతో సందడి నెలకొన్న వేళ.. మనుషుల్లో దాగుండే వ్యామోహం, అసూయ, ప్రేమ, ప్రతీకారం, కుట్రలు ఎలాంటి విపత్కర పరిణామాలకు దారితీశాయన్నది దర్శకుడు ఈ చిత్రంలో ఆవిష్కరించారు.

కథేంటంటే..

అది మహారాష్ట్రలోని ఓ గ్రామం. సంపన్న కుటుంబానికి చెందిన ఆనంద్‌రావ్‌కు, సుమన్ అనే అందమైన యువతితో వివాహం జరుగుతుంది. నూతన వధూవరుల వైవాహిక జీవితం బాగుండాలని కోరుకుంటూ పెళ్లింట గోంధల్ ప్రదర్శన ఏర్పాటు చేస్తారు. చిమ్మచీకటి కమ్ముకున్న రాత్రిపూట ప్రదర్శన కొనసాగుతున్న సమయంలోనే, మనుషుల్లోని వికృత ముఖాలు బట్టబయలవుతాయి.

సుమన్‌కు ఆనంద్‌రావ్‌తో పెళ్లి ఇష్టం లేదని అర్థమవుతుంది. పారిపోవాలన్న ఆలోచనతో ఉంటుంది. మరోవైపు క్రూరుడైన గ్రామపెద్ద కుమారుడు సర్జేరావ్.. సుమన్‌ను గాఢంగా ప్రేమిస్తుంటాడు. కాబోయే గ్రామపెద్దకు భార్య హోదాను అనుభవించాలన్న ఆశతో సుమన్ కూడా సర్జేరావ్ పట్ల ఆకర్షితురాలవుతుంది. ఈ వేడుక ముగిసేలోపు ఎలాగైనా సుమన్‌ను సొంతం చేసుకోవాలన్న కోరికతో సర్జేరావ్ ఉంటాడు. పరిస్థితులను తనకు అనుకూలంగా మార్చుకోవడమెలాగో బాగా తెలిసిన సుమన్, సర్జేరావ్ చూపులకు, మాటలకు సానుకూలంగా స్పందిస్తూ ఉంటుంది. ఈ క్రమంలోనే కథ ఊహించని మలుపు తిరుగుతుంది.

సుమన్ మనస్ఫూర్తిగా ప్రేమించిన సాహెబ్‌రావ్ అనే యువకుడు గోంధల్ ప్రదర్శన కోసం మారువేషంలో ఆ ఇంటికి చేరుతాడు. సాహెబ్‌రావ్‌ను చూసిన సుమన్ అతడితో వెళ్లిపోవాలని నిర్ణయించుకుంటుంది. ఇందుకోసం ఓ కుట్రకు తెరతీస్తుంది. సర్జేరావ్‌తో భర్తను చంపించి, ఆ నేరం అతడి మీద పడేలా చేస్తే, తాను ప్రియుడితో పారిపోయి సంతోషంగా బతకొచ్చని భావిస్తుంది. అయితే సర్జేరావ్ తనను చంపడానికి చూస్తున్న విషయంతో పాటు, సుమన్ ప్రియుడు సాహెబ్‌రావ్ గురించి కూడా ఆనంద్‌రావ్‌కు తెలుస్తుంది. ఆ తరువాత ఏం జరిగిందన్నది ఈ సినిమా కథ. చెడు శక్తులను పారదోలడానికి గోంధల్ కళాకారులు చెప్పే కథల నేపథ్యంలో, మనుషుల్లోని దుర్గుణాలను ఎలాంటి అరమరికలు, ముసుగులు లేకుండా ఆవిష్కరించిన విధానమే ఈ సినిమాను ప్రత్యేకంగా నిలబెట్టింది. ఇళయరాజా సంగీతం ఇందులోని సన్నివేశాలకు మరింత బలాన్నిచ్చింది.

**మూవీగా అజిత్ రేసింగ్ జర్నీ.. ‘గ్లాడియేటర్స్’ ట్రైలర్ చూశారా?**

ప్రధాన పాత్రల్లో ఇషితా దేశ్‌ముఖ్, యోగేశ్ సొహోని, కిశోర్ కదం తదితరులు నటించిన ఈ సినిమా గతేడాది నవంబరు 14న విడుదలైంది. ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ ఆఫ్ ఇండియా చిత్రోత్సవంలో ఈ మూవీకి సిల్వర్ పికాక్ అవార్డు దక్కింది. 120 నిమిషాల నిడివి ఉన్న ఈ సినిమాలో ప్రారంభ సన్నివేశాన్ని సుమారు 28 నిమిషాల పాటు ఒకే షాట్‌గా చిత్రీకరించడం విశేషం.



# పా.రంజిత్ ‘వేట్టువం’.. కోడలు శోభితని ప్రశంసించిన నాగార్జున

పా.రంజిత్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక సైన్స్ ఫిక్షన్ యాక్షన్ డ్రామా ‘వేట్టువం’ . ఇటీవల ఈ చిత్రానికి సంబంధించిన ‘వరల్డ్ ఆఫ్ వేట్టువం’ అనే వీడియోను మేకర్స్ రిలీజ్ చేశారు. వి.ఆర్.దినేశ్, ఆర్య, శోభిత ధూళిపాళ్ల ఇందులో ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. నాలుగు నిమిషాల నిడివి ఉన్న ఈ మేకింగ్ వీడియోలో శోభిత పడుతున్న కష్టాన్ని చూసి అగ్ర హీరో నాగార్జున ప్రశంసించారు. మూవీకోసం ఆత్మరక్షణ కళలను నేర్చుకున్న ఆమెను ఉద్దేశించి ఆయన ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ చేశారు.

మైండ్ బ్లోయింగ్.. ‘వేట్టువం’ కోసం యుద్ధకళలు నేర్చుకున్న నటీనటులు

“శోభిత.. ఈ సినిమా కోసం నువ్వు చాలా కష్టపడినట్లు కనిపిస్తోంది. వీడియో అద్భుతంగా ఉంది. ఈ సినిమాను చూసేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నా” అని నాగార్జున పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఈ సినిమాలో శోభిత ‘రాధి’ అనే పాత్రలో నటిస్తున్నారు. జి.వి.ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి రూపేష్ షాజీ ఛాయాగ్రాహకుడిగా వ్యవహరిస్తున్నారు. దిలీప్ సుబ్బరాయన్ యాక్షన్ కొరియోగ్రఫీ అందిస్తున్నారు. మైమ్ గోపి, గురు సోమసుందరం, షబీర్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# ఏదో అలా ముద్దు సీన్ కవర్ చేసేయండి అని అడుగుతున్నారు: రాధికా ఆప్టే

గతంలో తాను చేసిన బోల్డ్ పాత్రల వల్ల, కథలో అవసరం లేకపోయినా తనతో ముద్దు సీన్లు చేయించాలని కొందరు దర్శకనిర్మాతలు యత్నించారని బాలీవుడ్ నటి రాధికా ఆప్టే (ఖఎస్త్రఱఅఖ ూాజూవ) అన్నారు. తనను కేవలం లోదుస్తులతో ఓ యాక్షన్ సన్నివేశంలో నటించాలని అడిగారని ఆమె గుర్తుచేసుకున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన రాధికా.. సన్నివేశాల ఎంపికపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

“కెరీర్ ప్రారంభంలో కొన్ని సినిమాల్లో నగ్నంగా నటించాను. అది చూసి ‘ఆమె సులభంగా అంగీకరిస్తుందిలే’ అని కొందరు అనుకుంటున్నారు. కానీ, ఇప్పుడు నేను అలాంటివి చేయడంలేదు. మూవీలో సన్నిహిత సన్నివేశాలు ఎందుకు అవసరమో స్పష్టమైన కారణం చెప్పాలని అడుగుతున్నాను. కొందరైతే ‘ఓ 15 సెకన్లు ఏదో అలా ముద్దు సీన్ కవర్ చేసేయండి’ అని అడుగుతున్నారు. అది వింటే నాకు నవ్వొస్తుంది” అని రాధికా పేర్కొన్నారు.

“ఒక సినిమా సెట్‌లో యాక్షన్ సన్నివేశం కోసం షర్టు గుండీలు విప్పేసి నటించగలరా? అని అడిగారు. యాక్షన్ సీన్ అంటే వేగంగా కదులుతాం కాబట్టి కుదరదని చెప్పా. పోనీ కేవలం లోదుస్తులతో అయినా చేయాలని అడిగారు. అసలు దీని ద్వారా ఏం సాధించాలనుకుంటున్నారు? అని నేను వారిని ప్రశ్నించా. ఆ సీన్ చేయడానికి అంగీకరించలేదు. నన్ను అలా అడిగిన వ్యక్తి పేరు చెబితే మీరంతా కచ్చితంగా ఆశ్చర్యపోతారు. ఆ స్థాయి ఉన్న వ్యక్తుల నుంచి అలాంటి మాటలు ఎవరూ ఊహించరు” అని రాధిక చెప్పుకొచ్చారు. కేవలం ప్రాజెక్ట్‌ను హిట్ చేయడానికి నటీమణులను హద్దులు దాటేలా ఒత్తిడి తేవడం సరికాదని ఆమె అన్నారు.

రాధికా ఆప్టే ప్రస్తుతం నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతున్న ‘లస్ట్ స్టోరీస్ 3’ (ూబర్ Sశీతీఱవం 3) వెబ్ సిరీస్‌లో నటించారు. ఆమెతో పాటు ప్రముఖ నటులు సిద్ధార్థ్, అదితీరావ్ హైదరీ, కొంకణా సేన్ శర్మ, రాధికా మదన్, విజయ్ వర్మ, అభిషేక్ బెనర్జీ, అలీ ఫజల్ తదితరులు ఇందులో కీలక పాత్రలు పోషించారు.



## విద్యుత్ తీగలు తగిలి పశుగ్రాసం దగ్ధం.



**కుందుర్పి, సెప్టెంబర్ 19, జనసముద్రం న్యూస్:**
మండల కేంద్రమైన కుందుర్పి ఫాదర్ టెంపుల్ సమీపం వద్ద కణేకల్ నుంచి ఎన్,వెంకటంపల్లి గ్రామానికి పశు గ్రాసం తో వెళ్తున్న ట్రాక్టర్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగి గడ్డి దగ్ధమైన ఘటన శనివారం చోటుచేసుకుంది. ట్రాక్టర్ పశు గ్రాసం తో వెళ్తున్న సమయంలో విద్యుత్ తీగలు తగలడంతో మంటలు చెలరేగినట్లు గ్రామస్తులు తెలిపారు.
క్షణాల్లో మంటలు, వ్యాపించడంతో గ్రామస్తులు బకెట్లతో,బిందెలతో నీళ్లు తీసుకొని మంటలు ఆర్పే ప్రయత్నం చేయడంతో అప్పటికి ట్రాక్టర్ లో ఉన్న పశు గ్రాసం పూర్తిగా కాలిపోయింది. ట్రాక్టర్ లో కాలిపోతున్న గడ్డిని జెసిబి సహాయంతో గడ్డిని నేలమట్టం చేసి బిందెలతో నీరు తీసుకుని మంటలు ఆర్పీవేశారు.ఈ ఘటనతో రైతుకు సుమారు 12వేల రూపాయలు దాకా తీవ్ర నష్టం వాటిల్లినట్లు సమాచారం. అదృష్టవశాత్తూ ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు.
విద్యుత్ తీగలు ప్రమాదకరంగా కిందికి వేలాడుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనాష్టం కలగకపోవడంతో డ్రైవరు మరియు గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.

## రేషన్ బియ్యం అందక పోవడంతో తాసిల్దార్ కు ఫిర్యాదు.

### -తంబు వేయించుకుని బియ్యం ఇవ్వలేదని ఆరోపణ.. విచారణకు హామీ ఇచ్చిన తహశీల్దార్.

**కుందుర్పి , సెప్టెంబర్ 19, జనసముద్రం న్యూస్:**
మండల పరిధిలోని మాయదార్లపల్లి గ్రామంలో రేషన్ బియ్యం పంపిణీ వ్యవహారం వివాదాస్పదంగా మారింది. ఆగస్టు నెలలో 56 మంది రేషన్ వినియోగదారుల నుంచి తంబు వేయించుకుని, మరుసటి నెలలో రేషన్ బియ్యం ఇస్తామని చెప్పి ఇప్పటివరకు బియ్యం పంపిణీ చేయలేదని ఆరోపిస్తూ బాధితులు తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు.



తమకు రావాల్సిన రేషన్ బియ్యం ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని, ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ చేపట్టి తమకు న్యాయం చేయాలని వినియోగదారులు కోరారు. రేషన్ బియ్యం కోసం తంబు వేయించుకున్నప్పటికీ సరుకులు అందకపోవడంతో పేద కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని వారు తెలిపారు.
వినియోగదారుల ఫిర్యాదుపై స్పందించిన తహశీల్దార్ గ్రామంలో విచారణ చేపడతామని తెలిపారు. విచారణలో ఆరోపణలు వాస్తవమని నిర్ధారణ అయితే డీలర్లపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.
బాధిత వినియోగదారులకు న్యాయం జరిగేలా అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు, రేషన్ వినియోగదారులు పాల్గొన్నారు.

## ఈ నెల 21న మెగా గ్రీవెన్స్ డే..!

## ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి ఎమ్మెల్యే జూలకంటి



**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 19**
ఈ నెల 21, సోమవారం నియోజకవర్గ స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక మెగా గ్రీవెన్స్ ను నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి శనివారం మీడియాకు తెలిపారు. నెహ్రూనగర్ బోటు మీద వి.వి.ఎన్ గార్డెన్స్ నందు ఉదయం 10 గంటలకు ఏర్పాటు చేస్తున్న ఈ మెగా గ్రీవెన్స్ కు జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్లా,అన్నీ శాఖల జిల్లా స్థాయి ఉన్నతాధికారులు, నియోజకవర్గ స్థాయి అధికారులు పాల్గొంటారని ఆయన వెల్లడించారు. రెవెన్యూ, ఇతర న్యాయపరమైన సమస్యలపై అర్జీల రూపంలో అందించి, పరిష్కరించుకోవాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు. జిల్లా స్థాయి ఉన్నతాధికారులందరూ ఒకే వేదికపై వచ్చి.., ప్రజా సమస్యలపై తక్షణ పరిష్కారం చూపే ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## పల్నాడు జిల్లా మెప్మా పీడీగా వెంకటేశ్వర్లు నియామకం

**జన సముద్ర న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 19:**
పల్నాడు జిల్లా మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. ఈ సందర్భంగా శనివారం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వర్లును పల్నాడు జిల్లా పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు షేక్ అఖిల మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆమె వెంకటేశ్వర్లుకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. మెప్మా ఆధ్వర్యంలో పట్టణ ప్రాంతాల్లో మహిళా సంఘాలు, స్వయం సహాయక సంఘాల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో సమన్వయంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.



కార్యక్రమంలో పలువురు మెప్మా ప్రతినిధులు, పట్టణ సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీమావుళ్ళమ్మ అన్న ప్రసాద వితరణకు ఛాంబర్ పరిశీలన





**- భక్తులకు మెరుగైన సౌకర్యాలు, అన్న ప్రసాద వితరణకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలి**
**- ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు, దేవస్థాన సభ్యులతో ఎమ్మెల్యే అంజిబాబు సమీక్ష**

**భీమవరం సెప్టెంబర్ 19 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**
రాష్ట్రంలోనే పేరుగాంచిన భీమవరం శ్రీమావుళ్ళమ్మ అమ్మవారిని దర్శించుకునేందుకు ఇతర ప్రాంతాల నుంచి భక్తులు తరలి వస్తున్నారని, వారికి అన్న ప్రసాదాన్ని అందించడానికి వీలైనంత విశాలమైన స్థలం అందుబాటులో ఉండాలని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. శ్రీమావుళ్ళమ్మ దేవస్థానంకు దగ్గర ఉన్నా ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనాన్ని శనివారం ఎమ్మెల్యే అంజిబాబు దేవస్థానం సభ్యులు, ఛాంబర్ సభ్యులతో కలిసి పరిశీలించారు. ప్రస్తుతం ఇటీవలే లీజుకు తీసుకున్న 9 సెంట్ల స్థలంలో ప్రతిరోజు 200 నుంచి 300 మంది భక్తులకు భోజనం అందిస్తున్నామని, కొద్దిగా విశాలమైన



స్థలం ఉంటే భక్తులకు ఇబ్బందులు లేకుండా ఉండవచ్చని వారు ఎమ్మెల్యే అంజిబాబు కు తెలిపారు. దీనిపై ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ భక్తులకు మెరుగైన సౌకర్యాలు, అన్న ప్రసాద వితరణకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. రానున్న రోజుల్లో అమ్మవారిని చూసేందుకు వేలల్లో భక్తులు తరలిరానున్నారని, దాని దృష్ట్యా ఇప్పటి నుంచే అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.

## ఒంటిమిట్ట హైస్కూల్ ను పరిశీలించిన ఎన్ ఐసిడిసి సీఈవో రజిత్ కుమార్ షైనీ







**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 19:**
ఒంటిమిట్ట మండల పరిధిలోని జడ్పీహెచ్ఎస్ ఒంటిమిట్ట పీఎం శ్రీ పాఠశాలను డిపార్ట్‌మెంట్ ఆఫ్ నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ఐసీడీసీ) సీఈఓ, ఎండీ రజత్‌కుమార్ షైనీ శనివారం పరిశీలించారు. తొలుత ఒంటిమిట్ట శ్రీ కోదండరామాలయంలో ఏకశిలపైకొలువుదీరిన సీతారామలక్ష్మణమూర్తులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం పీఎం శ్రీ పాఠశాలను సందర్శించిన ఆయనకు విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికారు. విద్యాశాఖ అధికారులు, పాఠశాల సిబ్బందితో సమావేశమైన రజత్‌కుమార్ షైనీ.. పీఎం శ్రీ పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న వసతులు, విద్యా ప్రమాణాలపై ఆరా తీశారు. ఒకేషనల్ విద్య ద్వారా విద్యార్థులకు కలిగే ప్రయోజనాలు, డిజిటల్ లైబ్రరీ, ల్యాబ్‌లు, లైబ్రరీల నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిలో వివిధ విభాగాల్లో లభించిన బహుమతుల వివరాలను తెలుసుకున్నారు. సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణ, కెరీర్ గైడెన్స్, కౌన్సెలింగ్ తరగతుల నిర్వహణపై ప్రశ్నించారు. కాంపిటెన్సీ, హోలిస్టిక్ కార్డుల అమలు తీరును పరిశీలించారు.
గంజాయి, యాంటీ సోషల్ కార్యకలాపాల నివారణకు తీసుకుంటున్న చర్యలను అధికారులు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. జాతీయ విద్యా విధానం-2020 ద్వారా విద్యార్థుల్లో వస్తున్న మార్పులు, వారికి కలుగుతున్న ప్రయోజనాలపై కూడాఆయనఅధికారులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని వివిధ ల్యాబ్‌లు, లైబ్రరీ తదితర వసతులను పరిశీలించి, విద్యార్థులకు మరింత మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు తగిన సూచనలు, సలహాలు అందజేశారు.
ఈ కార్యక్రమంలో ఏఎస్పీడీ ప్రసన్నకుమార్, రాజంపేట సబ్‌కలెక్టర్ భావన, ఆర్జేడీ శామ్యూల్, డీఈవో శంషుద్దీన్ భాష, ఏపీసి అనురాధ, తాసిల్దారు దామోదర్ రెడ్డి, ఎంఈవో వీరశేఖర్‌తో పాటు జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## మైనారిటీలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం విఫలం

## డాక్టర్ షేక్ మహబూబ్ వలి

**మార్కాపురం, సెప్టెంబర్ 19 (జన సముద్రం న్యూస్)**
మైనారిటీలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి విమర్శించారు.
మైనారిటీ పేద యువతుల వివాహాలకు దుల్హన్ పథకం కింద రూ.లక్ష అందిస్తామని 2024 ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిందని, అయితే ఇప్పటివరకు ఆ హామీ అమలుకు నోచుకోలేదని ఆయన ఆరోపించారు.
గత ప్రభుత్వాల హయాంలో అమలైన వివాహ సహాయ పథకాలలోనూ పలు మార్పులు చోటుచేసుకున్నాయని తెలిపారు.
మైనారిటీ యువత విద్య, ఉపాధి, వ్యాపారం, స్వయం ఉపాధి కోసం వడ్డీ లేని రుణాలు అందిస్తామని ఇచ్చిన హామీని కూడా ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేశారు.
రుణ సదుపాయాలు అందుబాటులో లేకపోవడంతో అనేక మంది మైనారిటీ యువత ఉపాధి అవకాశాల




కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.
బడ్జెట్‌లో మైనారిటీల సంక్షేమానికి పెద్ద మొత్తంలో నిధులు కేటాయించినట్లు ప్రకటించడం మాత్రమే కాకుండా, ఆ నిధులను పూర్తిస్థాయిలో ఖర్చు చేసి మైనారిటీల అభివృద్ధికి వినియోగించాలని కోరారు.
అలాగే 50 ఏళ్లకే అర్హులైన మైనారిటీలకు పెన్షన్ అందిస్తామని ఇచ్చిన హామీని కూడా వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.
2005 సచార్ కమిటీ నివేదికలో ముస్లిం మైనారిటీల సామాజిక, ఆర్థిక పరిస్థితులపై పలు అంశాలు వెల్లడయ్యాయని, వారి అభివృద్ధికి ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని డాక్టర్ మహబూబ్ వలి అన్నారు.
మైనారిటీలను కేవలం ఓటు బ్యాంకుగా చూడకుండా వారి సంక్షేమం, విద్య, ఉపాధి, ఆర్థిక అభివృద్ధికి స్పష్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు.
కూటమి ప్రభుత్వంలో ఉన్న మైనారిటీ మంత్రులు, ఎమ్మెల్యేలు, నామినేటెడ్ పదవుల్లో ఉన్న ప్రజాప్రతినిధులు మైనారిటీల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు.
2024 ఎన్నికల్లో మైనారిటీలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామని డాక్టర్ షేక్ మహబూబ్ వలి తెలిపారు. రానున్న స్థానిక ఎన్నికల్లో మైనారిటీల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని ఆయన మైనారిటీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## పెద్దమయినవానిలంక బీచ్‌లో స్వచ్ఛ సాగర్ సురక్షిత సాగర్ కార్యక్రమం








**నరసాపురం సెప్టెంబర్ 19**
**జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**
పశ్చిమగోదావరి జిల్లా పెద్దమయినవానిలంక బీచ్‌లో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వచ్ఛ సాగర్ సురక్షిత సాగర్ 2026 కార్యక్రమంలో భాగంగా బీచ్ క్లీనింగ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇన్కయిస్ ఆధ్వర్యంలో సమన్వయంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఇన్కయిస్ అధికారి మండ మహేందర్, ఆర్డీవో, ఎమ్మార్వో, ఎం ఎస్ ఎస్ ప్రతినిధులు, స్థానిక ప్రజలు, యువత, విద్యార్థులు పాల్గొన్నారు. బీచ్‌లో పేరుకుపోయిన ప్లాస్టిక్ కవర్లు, బాటిళ్లు, ఫిషింగ్ నెట్స్, ప్లాస్టిక్ తాళ్లను తొలగించారు. సముద్రంలోకి ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలను వేయకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అధికారులు అవగాహన కల్పించారు.
సముద్ర పరిశుభ్రతను కాపాడటంలో ప్రజల భాగస్వామ్యం కీలకమని తెలిపారు. అలాగే ఇన్కయిస్ అందిస్తున్న సముద్ర పరిస్థితులు, అలల సమాచారం, సముద్ర హెచ్చరికలు, మత్స్యకారులకు ఉపయోగపడే సమాచార సేవలపై అవగాహన కల్పించారు.
పెదమైనవానిలంకతో పాటు పేరుపాలెం, కేపీ పాలెం, చిన్న మైనవానిలంక ప్రాంతాల్లోనూ సముద్ర పరిశుభ్రత, భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరసాపురం తహసిల్దార్ ఈ నాగార్జున గ్రామస్తులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో కూటమి నాయకులు

**జన సముద్రం న్యూస్ ప్రతినిధి పండు బాబు ఏలూరు**
**జిల్లా కైకలూరు నియోజకవర్గం సెప్టెంబర్19:**
ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్రవ్యాప్తం గా ప్రతిష్టాత్మకం గా చేపట్టిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛఆంధ్ర కార్యక్రమం కైకలూరు నియోజకవర్గం,ముదినేపల్లిమండలం పెదపాలపర్రు గ్రామంలో నిర్వహించటం జరిగింది...
ఈ గ్రామంలో ని వీధులు శుభ్రపరచటమే కాక, కార్యక్రమం ద్వారా గ్రామస్థులకు పరిసరాల పరిశుభ్రతకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు చర్యలు తెలియజేసిన టీడీపీ నియోజకవర్గ కన్వీనర్ కొత్త నాగేంద్రకుమార్ (నాగబాబు).





ఈ కార్యక్రమం లో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు చల్లగుళ్ళ శోభనాద్రిచౌదరి గారు, సింగరాయపాలెం గుడి చైర్మన్ బొంగు రవికుమార్, నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు దావు నాగరాజుచల్లగుళ్ళ వెంకటేశ్వరరావు రమణారావు గంటా రాకేష్ సచివాలయం సిబ్బంది& తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# అన్నిదానాలకెల్ల అన్నదానం ఎంతో గొప్పది

## భీమవరం 36,37వ వార్డులలోను అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు





**భీమవరం సెప్టెంబర్ 19 జన సముద్రం ప్రతినిధి ధనుంజయ్**

అన్నిదానాలకెల్ల అన్నదానం ఎంతో గొప్పదని, దైవ కార్యక్రమాలలో అన్న సమారాధన కార్యక్రమాలను నిర్వహించడం భగవత్ సేవతో సమానమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటి చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం 36వ వార్డు చిన మావుళ్ళమ్మ ఆలయం వద్ద శివరావుపేట గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 15వ వార్షిక మహోత్సవంలోను, 37వ వార్డులో గోపాలకృష్ణ యువజన సంఘం ఆధ్వర్యంలో 18వ వార్షిక వినాయక చవితి వేడుకల్లో భాగంగా నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించారు. దైవ కార్యక్రమంలో ఆహారాన్ని అందించడం నిజమైన మానవత్వానికి నిదర్శనమని అన్నారు. ముందుగా స్వామివారిని ఎమ్మెల్యే అంజిబాబు దర్శించుకుని భక్తులకు అన్న ప్రసాదాన్ని వడ్డించారు. కార్యక్రమంలో 36వ వార్డు ఉత్సవ కమిటీ సభ్యులు ముత్యాల రఘు, దూది రాము, దూది కుమార్, దూది బాబీ, మకతల మణికంఠ, పెద్దిరెడ్డి శేఖర్, బి శ్రీను, కొయ్యని శ్రీను, అల్లు ఉదయ్, బెల్లంకొండ అర్జున్, కొల్లి బాలాజీ, గుబ్బల రమేష్, కె ప్రసాద్, భాస్కర్, మహేష్, గిరి, 37వ వార్డులో గోపాలకృష్ణ యువజన సంఘం సభ్యులు, ఆకుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆకలి తీర్చడమే మహా యజ్ఞం..!





**- అన్న క్యాంటీన్ లో నాణ్యత తనిఖీ**
**- నాణ్యతలో రాజీ పడితే ఉపేక్షించేది లేదు**
**- నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్**

శనివారం నరసాపురం పట్టణంలోని అన్న క్యాంటీన్‌ను రాష్ట్ర ప్రభుత్వ విప్, శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్యాంటీన్‌లో ఆహార నాణ్యత, పరిశుభ్రతను స్వయంగా పరిశీలించి పేదలకు అందించే భోజనం విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తప్పవని సిబ్బందికి స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. అనంతరం అక్కడ భోజనం చేస్తున్న సామాన్య ప్రజలతో మమేకమై, వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి భేదభావం లేకుండా వారితో కలిసి సహపంక్తి భోజనం చేసి, ప్రజల పట్ల తనకున్న అపారమైన ఆత్మీయతను చాటుకున్నారు.

# అంగన్వాడీ కార్యకర్త, హెల్పర్ పోస్టులకు దరఖాస్తులు స్వీకరణ ప్రాజెక్ట్ అధికారిణి జ్యోతి కిరణ్

**నెల్లూరు, సెప్టెంబర్ 19, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**

సూళ్లూరుపేట ప్రాజెక్ట్ స్త్రీ- శిశు సంక్షేమ శాఖలో కాళీ ఏర్పడిన అంగన్వాడి కార్యకర్త(1) సహాయకులు(10) పోస్టులకు అర్హులైన అభ్యర్థులు ఈనెల 21 నుండి అక్టోబర్1వ తేదీలోపు వారి దరఖాస్తులను సూళ్లూరుపేట కార్యాలయంలో సమర్పించాలని ఒక ప్రకటనలో సిడిపిఓ జ్యోతి కిరణ్ తెలిపారు. తడ మండలంలోని వెంకటాద్రిపాలెం గ్రామ అంగన్వాడీ కార్యకర్తగా దరఖాస్తు చేయాలనుకున్నవారు 21-35లోపు వయస్సు తోపాటు 10వ తరగతి విద్యార్హత కలిగి, బి సి -ఏ గ్రూపు కులస్తులై ఉండాలని సూచించారు. అదేవిధంగా సహాయకులుగా సూళ్లూరుపేట మండలంలో 1) జంగాలగుంట, ఎస్సీ గ్రూప్ -3,2) జంగాలపల్లి, బి సి -ఏ 3) మన్నార పోలూరు గిరిజన కాలనీ, ఎస్టీ 4) శబరి కాలనీ, ఎస్టీ 5) కసారెడ్డిపాలెం, ఓసి, తడ మండలంలోని 1) చిన్న మాంబట్టు, బి సి -ఏ, 2) గ్రద్ద గుంట గిరిజన కాలనీ, ఎస్టి దొరవారి సత్రం మండలంలోని మానేరు అంగన్వాడి హెల్పర్ పోస్ట్ బిసి బి,, కొత్తపల్లి- ఎస్సీ, సింగనాలతూరు - ఓసి కేటగిరీల అభ్యర్థులు వివాహితులై స్థానికులై ఉన్న వారే దరఖాస్తులు చేసుకోవాలని పేర్కొన్నారు. పదవ తరగతి అర్హత అభ్యర్థులు లేనట్లయితే 8వ తరగతి చదివిన వారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలియజేశారు.
ఇంటర్వ్యూకు హాజరయ్యేటప్పుడు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని తెలియపరిచారు.
సకాలంలో ఆయా గ్రామాల అభ్యర్థులు నిర్ణీత గడువులోపు దరఖాస్తులను కార్యాలయంలో సమర్పించే రసీదులు పొందాలని వెల్లడించారు.

# బొలెరో - బైక్ ఢీ, యువకునికి గాయాలు



**జనసముద్రం న్యూస్, మదనపల్లి (నిమ్మనపల్లి ), సెప్టెంబర్ 19:-**

నిమ్మనపల్లి కందూరు మార్గంలో నిమ్మనపల్లి సచివాలయం వద్ద నిమ్మనపల్లి మండలం వెంగం వారి పల్లి గ్రామానికి చెందిన టమోటో లోడుతో వెళ్తున్న బొలెరో వాహనం ఢీకొని నిమ్మనపల్లి మండలం, వెంగంవారి పల్లి గ్రామం, సైదాపేట కు చెందిన అష్రఫ్ (30) కు తీవ్రంగా గాయాలయ్యాయి. స్థానికులు సహాయంతో అస్రాఫ్ ను 108 లో తక్షణ వైద్యం కోసం నిమ్మనపల్లి ప్రభుత్వాసుపత్రి తరలించి తర్వాత మెరుగైన వైద్యం కోసం మదనపల్లి జిల్లా వైద్యశాలకి అదే 108 లో తరలించి వైద్యం అందిస్తున్నారు. నిమ్మనపల్లి పోలీస్లు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# చిన్న వెంకన్నను దర్శించుకున్న చేనేత జౌళి శాఖ అసిస్టెంట్ కమిషనర్. టైలర్ల సమస్యల పరిష్కారానికి హామీ

**జన సముద్రం న్యూస్**
**ఏలూరు జిల్లా సెప్టెంబర్ 19 ద్వారకాతిరుమల**



చేనేత జౌళి శాఖ అసిస్టెంట్ కమిషనర్ గుత్తి రాజారావు, ఏపీ టైలర్స్ ఫెడరేషన్ చైర్మన్ ఆకాశపు స్వామి శనివారం ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు.
ఈ సందర్భంగా ద్వారకా శ్రీనివాస టైలర్ అసోసియేషన్‌సభ్యులు వారిని మర్యాదపూర్వకంగా కలిసి టైలర్లు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. టైలర్ల సమస్యలపై అసిస్టెంట్ కమిషనర్ సానుకూలంగా స్పందించారు. మంత్రి నారా లోకేష్ నుంచి ఆదేశాలు వస్తే టైలర్లకు అవసరమైన సహాయాన్ని ఆలస్యం లేకుండా అందిస్తామని హామీ ఇచ్చారు.అనంతరం టైలర్ లందరూ కలిసి స్వామివారి ప్రతిమను వారికి బహూకరించి, టైలర్ల సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.
ఈ కార్యక్రమం అసోసియేషన్ సభ్యుడు నేలటూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగింది. ఇందులో మండల టైలర్లు గురజాల చంద్రరావు, జంగం లక్ష్మణరావు, రామాయణం శేషుబాబు, తోట మధుబాబు, గుడివాడ అంజలీదేవి, వర్ధినీడి రంగనాగలక్ష్మి, కర్రి విజయశాంతి, ఖండవల్లి దివ్యవాణి, ఎర్రంశెట్టి కరుణ, మనుబోలు అరుణకుమారి, షేక్ కరీమునిషా బేగం తదితరులు పాల్గొన్నారు.

# గుడివాడ రూరల్ మండలంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పర్యటన....

## రూ.39 లక్షలతో రోడ్ల పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**- కల్వపూడి అగ్రహారం, సిరిచింతల గ్రామాల్లో సీసీ రోడ్లకు భూమిపూజ...**
**- గ్రామాల్లో సురక్షిత తాగునీటికి ఫస్ట్ ప్రయారిటీ....**
**- పెండింగ్ రోడ్ల సమస్యలకు త్వరలో పరిష్కారం....**
**- స్థానిక ఎన్నికల వేళ విమర్శలు పట్టించుకోను...**
**పనులతోనే సమాధానం**

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. సెప్టెంబర్.19.**



గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గుడివాడ రూరల్ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో శనివారం ఉదయం ఆయన పాల్గొన్నారు. కల్వపూడి అగ్రహారం గ్రామంలో రూ. 27 లక్షలతో, సిరిచింతల గ్రామంలో రూ. 12 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్ల పనులకు ఎమ్మెల్యే రాము భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు.
ఎన్నో ఏళ్లుగా గ్రామాల్లో అంతర్గత రహదారుల సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని, ప్రస్తుతం సీసీ రోడ్ల నిర్మాణంతో రోడ్ల సమస్యలకు పరిష్కారం లభించిందని గ్రామస్తులు తెలిపారు. రోడ్ల నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించినందుకు ఎమ్మెల్యే రాముకు, కూటమి ప్రభుత్వానికి గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఎదురయ్యే సమస్యలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తున్నామని అన్నారు.
ముఖ్యంగా గ్రామాల్లో ప్రజలకు సురక్షిత త్రాగునీరు అందించడానికి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు.
కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులను సమన్వయం చేసుకుంటూ గుడివాడ నియోజకవర్గంలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టామని ఎమ్మెల్యే రాము తెలిపారు. ప్రతి గ్రామానికి అవసరమైన మౌలిక సదుపాయాలను గుర్తించిదశలవారీగాఅభివృద్ధిపనులుచేపడుతున్నామని, నిధులు అందుబాటులో ఉన్న మేరకు పెండింగ్ సమస్యలనుఒక్కొక్కటిగాపరిష్కరిస్తున్నామని అన్నారు.
గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు.
రానున్న రోజుల్లో నియోజకవర్గంలోని గ్రామాల్లో పెండింగ్లో ఉన్న ప్రధాన రోడ్ల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.
స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రతిపక్ష నేతలు చేస్తున్న విమర్శలు, రాజకీయ ఆరోపణలను తాను పట్టించుకోనని ఎమ్మెల్యే రాము అన్నారు. రాజకీయ విమర్శలకు సమాధానం చెప్పడం కంటే ప్రజలకు అవసరమైన పనులు చేయడానికే తాను ప్రాధాన్యత ఇస్తానని స్పష్టం చేశారు.
ప్రజల సమస్యలను పరిష్కరించి, వారికి సంతృప్తికరమైన సేవలు అందించడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు.
ప్రజల ఆశీర్వాదంతో అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగంగా కొనసాగిస్తానని ఎమ్మెల్యే రాము అన్నారు.
అభివృద్ధి కార్యక్రమాల్లో జనసేన ఇన్చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, రూరల్ మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, గుడివాడ పట్టణ అధ్యక్షులు పంద్రాజు సాంబశివరావు, MPDOశ్రీనివాసరావు, AEసూరిబాబు ..టిడిపి నాయకులు కొడాలి రామరాజు, చేకూరు జగన్మోహన్రావు,పోలాసిఉమా, వీరవరపు వంశీకృష్ణ, సింగాల రాధాకృష్ణ, కైలే రంజిత్ కుమార్,JSP నాయకులు ఇంటూరి గజేంద్ర కల్వపూడి అగ్రహారం నాయకులు గండికోట గోపికృష్ణ, మండేపూడి కోటేశ్వరరావు, గొల్లపల్లి సింహాచలం, మేక కృష్ణ, జాన్ బాబు, గంట జోసఫ్ తంబి, కటారి తిరుమల రావు, ఇస్మాన్, వెంకట ప్రసాద్,చిరుచింతల గ్రామ నాయకులు పార్టీ ప్రెసిడెంట్ తోట నిర్మల, తోట సురేష్, సరిహద్దు ఆంజనేయులు, మదిరి నాగరాజు, చిన్నం సజ్జన్, మధు నాగుల నాని, పలువురు ప్రభుత్వ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# నరసాపురంలో ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ ఆకస్మిక తనిఖీలు

## అధికారులకు పలు సూచనలు చేసిన బొమ్మిడి








**నరసాపురం సెప్టెంబర్ జన సముద్రం ప్రతినిధి ధనుంజయ్**

నరసాపురం పట్టణంలోని తహశీల్దార్ సబ్‌రిజిస్ట్రార్, ఉప ఖజానా (సబ్ ట్రెజరీ) కార్యాలయాల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్, నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయాల్లోని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన ఎమ్మెల్యే.. అధికారులు, సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. ప్రజలకు అందించాల్సిన ప్రభుత్వ సేవల్లో ఎలాంటి జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.
అవినీతికి తావులేకుండా పారదర్శకంగా విధులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా, నిర్ణీత సమయంలో పరిష్కరించాలని స్పష్టం చేశారు. ప్రతి అధికారి జవాబుదారీతనంతో పనిచేసి ప్రజల మన్ననలు పొందాలని ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా అధికారులు వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

# స్వర్ణ ఆంధ్ర పరిశుభ్రత మా ప్రభుత్వం లక్ష్యం. ఎమ్మెల్యే. పాశిం. సునీల్ కుమార్

**నెల్లూరు, సెప్టెంబర్ 19, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**




స్వర్ణ ఆంధ్ర. పరి శుభ్రత మా కూటమి ప్రభుత్వం లక్ష్యం మాని ఎమ్మెల్యే. రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి. పాశిం. సునీల్ కుమార్ స్పష్టంచేశారు. గూడూరు పట్టణంలోని స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం సొసైటీ సెంటర్ రైల్వే పై ఓవర్ బ్రిడ్జ్ నందు మునిసిపల్ కార్మికులతో కలసిఈకార్యక్రమంలోపాల్గొన్న. పాశిం.సునీల్ కుమార్ శాసన సభ్యులు అనంతరంమాట్లాడుతూ పరిశుభ్రత,పారిశుధ్యం,వ్యర్థల నిర్వహణ, పర్యావరణ పరిరక్షణ లో భాగంగా మన ముఖ్యమంత్రి వర్యులు నారాచంద్రబాబునాయుడు ఈకార్యక్రమంనుప్రతినేలలో3వశనివారంరాష్ట్రమంతా ఈకార్యక్రమంనుచేపట్టారనిఅలాగే.ప్రజలందరూఇలాచుట్టూ ఉన్న పరిసరప్రాంతాలనుపరిశుభ్రంగాఉంచుకోవాలనిఎమ్మెల్యే. పాశిం.సూచించారు. మీ ఇళ్లలో ఉన్న చెత్తను రోడ్ పై వేయకుండా మునిసిపల్ కార్యాలయం నుండి చెత్త సేకరణ బండి వచ్చినపుడు చెత్తను అందులో మాత్రమేవేసేలాచూడాలని,అలాకాకుండాబయటప్రాంతాలలో వేస్తే చుట్టుప్రక్కల నివాస ప్రాంతాల వాళ్లకి రోడ్ పై వెళ్లే వారికి ఇబ్బందిగా ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు.
కావున ప్రజలు అందరు చుట్టూ ప్రక్కల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మన అందరి బాధ్యత అని ఎమ్మెల్యే పాశిం. సునీల్ కుమార్ అన్నారు.ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు.మున్సిపాలిటీ కమిషనర్ మల్లి కార్జున రావు.పరిశుద్ధ కార్మికుల. తదితరులు పాల్గొన్నారు.

# మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించిన:ధనుంజయ్ రావు సేవ ట్రస్ట్

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా,**
**కారంపూడి, సెప్టెంబర్ 19;**



మాచర్ల నియోజకవర్గంలోని మండల కేంద్రమైన కారంపూడి పట్టణంలో శుక్రవారం మధ్యాహ్నం కూరాకుల జానకి అనారోగ్య కారణాలవల్ల మృతి చెందడం జరిగింది. మృతి చెందిన వ్యక్తి నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి అని తెలుసుకొని శనివారం ఉదయం మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం గా స్థానిక 'కీర్తిశేషులు' ధనుంజయ్ సేవా ట్రస్ట్ కన్వీనర్ సంగినేడి బాలకృష్ణ ఆ కుటుంబానికి ఆర్థిక సహాయంగా 5000 రూపాయలు నగదును ట్రస్ట్ సభ్యులు అందజేశారు. భవిష్యత్తులో మృతుని కుటుంబానికి సేవా ట్రస్ట్ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఆపదలో ఉన్న తమను ఆదుకోవడానికి ముందుకు వచ్చిన సేవా ట్రస్ట్ కు మృతుని కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బొమ్మిన శేషగిరిరావు, పలిశెట్టి రాఘవ, శ్రీనివాసరావు,(ఆపరేటర్ )కొండ హనుమంతరావు, జక్కానరసింహారావు, వీరయ్య, తోట నరసింహారావు (అబ్బాయి) గొల్లపూడి సుబ్బారావు, చింతపల్లి రామ్మూర్తి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

# ఒంటిమిట్ట దళితవాడలో తాగునీటి ఇక్కట్లు

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 19:**
ఒంటిమిట్ట దళితవాడలో గత నెల రోజులుగా మోటర్ పనిచేయక తాగునీటికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తాగునీటి మోటర్ పైపులు రంధ్రాలపడి మోటారు పనిచేయలేదు. దళితవాడ ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులకు పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ పట్టించుకోలేదని దళిత వాడవాసులు వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రంధ్రాల బడిన పైపులను తొలగించి కొత్త పైపులు వేయించి తాగునీటి సమస్య తీర్చాలని ప్రజలు కోరుతున్నారు.

# రామ్మోహన్ కుటుంబానికి టీడీపీఅండగాఉంటుంది - ఆలం నరసానాయుడు



**జన సముద్రం న్యూస్ నార్పల సెప్టెంబర్ 19**
రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త రబ్బగుండు రామ్మోహన్ మృతదేహానికి టీడీపీ ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు నివాళులు అర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.
నార్పల మండలం నల్లపరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కృష్ణమూర్తి, టీడీపీ కార్యకర్త రబ్బగుండు రామ్మోహన్ ఇద్దరూ తాడిమర్రి మండలం కునుకుంట్ల గ్రామం నుంచి ద్విచక్ర వాహనంపై స్వగ్రామానికి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ద్విచక్ర వాహనం అదుపుతప్పి కిందపడటంతో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి.
ఈ ప్రమాదంలో రామ్మోహన్ తీవ్రంగా గాయపడటంతో బత్తలపల్లి ఆర్డీటీ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ రామ్మోహన్ మృతి చెందారు.
విషయం తెలుసుకున్న ఆలం నరసానాయుడు ఆసుపత్రికి చేరుకుని రామ్మోహన్ మృతదేహానికి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ విషాద సమయంలో తెలుగుదేశం పార్టీ బాధిత కుటుంబానికి అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు.

# విశేష పూజలందుకున్న బొజ్జ గణపయ్య.





**జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 19 పుల్లలచెరువు.**
మండల కేంద్రమైన పుల్లలచెరువులో మెయిన్ బజార్ ఆర్యవైశ్యుల ప్రముఖులు జి గురునాథం ఆధ్వర్యంలో, బీసీ కాలనీ ముదిరాజ్ ఆధ్వర్యంలో గత ఐదు రోజులుగా బొజ్జ గణపయ్యను భక్తులు భక్తిశ్రద్ధలతో పూజించారు. స్వామివారికి నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. వినాయక ఉత్సవాల సందర్భంగా లడ్డు వేలం పాట నిర్వహించారు. ఈసందర్భంగాసాంస్కృతికకార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ పౌరోహితులుగా కాసులునాటి శేషప ని శర్మ స్వామివారికి గణపతి పూజ, అభిషేకాలు నిర్వహించి వినాయక వ్రత కల్ప కథలను వినిపించారు. శనివారం స్వామివారిని ట్రాక్టర్ పై ఉంచి గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. కాటి వీరన్న చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో వినాయక ఉత్సవాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీనివాస్ మహాల్ ప్రక్క బజార్ లోని వినాయక స్వామి వద్ద జరిగిన అన్నదాన కార్యక్రమం







**జనసముద్రంన్యూస్,మాచర్ల, పల్నాడు జిల్లా, సెప్టెంబర్ 19:**
మాచర్ల పట్టణంలోని శ్రీనివాస్ మహాల్ ప్రక్క బజార్ లో ఏర్పాటు చేసిన వినాయక బొమ్మ వద్ద వినాయక చవితి సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించటం జరిగింది.
ఈ కార్యక్రమంలో మాచర్ల నియోజకవర్గ టిడిపి నాయకులు శశిభూషణ్ రెడ్డి, బోయ వెంకటరామిరెడ్డి రెడ్డి (చిన్న బుల్లి ),ఉప్పుతోళ్ళ శివనాగరాజు , చల్లా రాజా రత్నం, మల్లికఖార్జున, శ్యామ్ బాబు, నవీన్, వేముల రాఘవ మరియు వార్డు లోని ప్రజలు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ
తాజా వార్తలకోసం మా వెబ్‌సైట్ మరియు యూట్యూబ్ ఛానల్‌ను సందర్శించండి మరియు సబ్‌స్క్రైబ్ చేసుకోండి
94941 84136
fb/janasamudram
www.janasamudram.com
www.epaper.janasamudram.com
youtube / janasamudram.com

# పవిత్ర నదీ హారతితో నెల్లూరు ప్రజలకు సరికొత్త ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించాం

**- రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**
**- గణేశ్ ఘాట్‌లో అంగరంగ వైభవంగా నదీ హారతి**





**నెల్లూరు, సెప్టెంబర్ 19, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**
నెల్లూరు ఇరుగాలమ్మ గుడి సమీపంలోని గణేశ్ ఘాట్ వద్ద ఐదు రోజులుగా విక్రమ సింహపురి గణేశ్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించిన వినాయక చవితి ఉత్సవాలకు పవిత్ర నదీ హారతి కార్యక్రమం మరింత ఆధ్యాత్మిక శోభను తీసుకొచ్చిందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు.
సాయంత్రం గణేష్ ఘాట్ వద్ద నిర్వహించినది హారతి కార్యక్రమంలో మంత్రి ఆనం పాల్గొన్నారు.
ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ విజయవాడ ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం నుంచి విచ్చేసిన వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ స్వర్ణాల చెరువు వద్ద పవిత్ర హారతులు సమర్పించడం ద్వారా నెల్లూరు ప్రజలకు సరికొత్త ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించామని మంత్రి పేర్కొన్నారు. నదీ హారతి కార్యక్రమాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో వీక్షించడం ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు.
కృష్ణా, గోదావరి పుష్కరాల సందర్భంగా ప్రారంభమైన పవిత్ర నదీ హారతుల సంప్రదాయాన్ని కూటమి ప్రభుత్వం తిరిగి పునరుద్ధరించిందని తెలిపారు. రాజమహేంద్రవరంలో గోదావరికి, విజయవాడలో కృష్ణానదికి నిత్యం నదీ హారతులు నిర్వహిస్తున్నామని, అదే పవిత్ర సంప్రదాయంలో భాగంగా నెల్లూరులో నదికి హారతి నిర్వహించడం ఎంతో విశేషమన్నారు.
భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విస్తృత ఏర్పాట్లు
గణేశ్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఐదు రోజుల పాటు నిర్వహించిన వినాయక ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలకు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విస్తృత ఏర్పాట్లు చేశారని మంత్రి తెలిపారు. ఎమ్మెల్యే కోటంరెడ్డి సోదరుల పర్యవేక్షణలో ఉత్సవాలను ఘనంగా నిర్వహించారని పేర్కొన్నారు.
నిరంతరం ప్రసాదాల పంపిణీ
ఉత్సవాల సందర్భంగా దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో భక్తులకు నిరంతరం ప్రసాదాల పంపిణీ చేపట్టామని మంత్రి తెలిపారు. భక్తుల సౌకర్యార్థం అవసరమైన అన్ని ఏర్పాట్లను సమన్వయంతో పూర్తి చేశామని పేర్కొన్నారు.
సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రత్యేక ఆకర్షణ
వినాయక ఉత్సవాల్లో భాగంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా భక్తులకు ఆధ్యాత్మికతతో పాటు ఆహ్లాదాన్ని అందించామని మంత్రి తెలిపారు. గణేశ్ ఘాట్ వద్ద జరిగిన కార్యక్రమాలు ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయని పేర్కొన్నారు.
నదులు జలకళతో పరవళ్ళు తొక్కాలినదులు ఎల్లప్పుడూ జలకళతో పరవళ్లు తొక్కాలని, రాష్ట్ర రైతాంగానికి సాగునీరు, ప్రజలకు తాగునీటికి ఎలాంటి కొరత లేకుండా నదీమతల్లుల ఆశీస్సులు ఉండాలని మంత్రి ఆకాంక్షించారు. ప్రజలందరి ఇళ్లలో సుఖశాంతులు వెల్లివిరియాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.
మంత్రికి విక్రమ సింహపురి గణేష్ ఉత్సవ సమితి సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు.

# ది గోకవరం ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా కొంగరపు రాజు

**- ప్రధాన కార్యదర్శిగా కర్రీ శివరామకృష్ణ ఏకగ్రీవ ఎన్నిక**
**- ప్రెస్ క్లబ్ అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తా: కొంగరపు రాజు**





**గోకవరం.జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 19.**
గోకవరం మండల కేంద్రంలో ది గోకవరం ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.
ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా కొంగరపు రాజు, ప్రధాన కార్యదర్శిగా కర్రీ శివరామకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా మద్దాల రాంబాబు, వై.వి. సత్యనారాయణ, కోశాధికారిగా బత్తుల వీరభద్రరావు, సహాయ కార్యదర్శులుగా పెరవల్లి శ్యామలరావు, గుల్లంపూడి ఆనంద్ ఎన్నికయ్యారు. డైరెక్టర్లుగా కింతాడ సిద్ధు రాజు, జాజుల సత్తిబాబు, కో-ఆప్షన్ సభ్యుడిగా షేక్ గని, లీగల్ అడ్వైజర్‌గా కోన శ్రీనివాసు, పిఆర్వోలుగా కంచుమర్తి రాజశేఖర్, ఇజ్జిన కిరణ్ కుమార్ ఎన్నికయ్యారు.
ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు కొంగరపు రాజు మాట్లాడుతూ.. పాత్రికేయ వృత్తిలో ప్రజల పక్షాన నిలిచి, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేశానని తెలిపారు. తనను ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రెస్ క్లబ్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, సభ్యుల సమస్యలను స్థానిక జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. సభ్యుల సంక్షేమంతో పాటు ప్రెస్ క్లబ్ అభివృద్ధికి నూతన కార్యవర్గం సమష్టిగా పనిచేస్తుందని తెలిపారు

# భద్రాచలంలో జరగనున్న వినాయక నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్

**- భక్తులకు ఏటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్నీ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి**
**- శ్రీసీతారామచంద్ర స్వామీ దేవాలయ ఆలయ పునః నిర్మాణాలు నాణ్యతతో సకాలంలో పూర్తిచేయాలి**
**- దేవాలయంలో నిర్మాణాలు భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట్ తో కలిసిన పరిశీలించిన జిల్లా కలెక్టర్**











**జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 19**
**బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**
భద్రాచలం పట్టణంలో వినాయక నిమజ్జన కార్యక్రమం విజయవంతంగా, శాంతియుతంగా, సురక్షితంగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేపెట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. శనివారం భద్రాచలం గోదావరి నది తీర ప్రాంతంలో నిమజ్జన ఘాట్‌ల వద్ద జరుగుతున్న నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. నిమజ్జనానికి లాంచీలు బారికేడింగ్, లైటింగ్, సీ.సీ కెమెరాల పర్యవేక్షణ, తాగునీరు, వైద్య బృందాలు, గజ ఈతగాళ్లు వంటి అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ వివరించారు. నదీ తీర ప్రాంతంలో ఎటువంటి అపశృతి జరగకుండా విస్తృతంగా, భద్రతతో కూడిన రక్షణ చర్యలు చేపట్టాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట్ , డీఎస్పీ అరుణ్ కుమార్ లకు సూచించారు. ఈ నెల 24,25,26 వ తేదీల్లో జరిగే నిమజ్జనానికి పోలీస్,రెవెన్యూ, రవాణా,వైద్య ఆరోగ్య,అగ్నిమాపక, అటవీ, ఇరిగేషన్,దేవాదాయ,పంచాయతీ శాఖల అధికారులు, సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షించి ఉన్నతాధికారులకు సమాచారం అదించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు వినాయక నిమజ్జనానికి భద్రాచలం రానున్నారని తెలిపారు. నిర్దేశించిన ప్రదేశాలలోనే వినాయక నిమజ్జనం చేయాలని,ప్రణాళికా బద్దంగా పనిచేసేలా అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. వాహనాలను నిర్దిష్ట పార్కింగ్ ప్రాంతాల్లోనే నిలపాలని, చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు నదీ ఘాట్ ప్రాంతంలో జాగ్రత్తలు పాటించాలని భక్తులకు సూచించారు. మద్యం సేవించి నిమజ్జన కార్యక్రమాలకు రాకూడదని, విగ్రహాల నిమజ్జనం క్రమపద్ధతిలో జరగాలని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. భక్తులకు, గణేశ మండపాల నిర్వాహకులు వినాయక విగ్రహాల ఊరేగింపులో భక్తులు క్రమశిక్షణతో వ్యవహరించాలని, పెద్ద సంఖ్యలో గుంపులు ఏర్పడి అల్లర్లు చేయకుండా శాంతియుతంగా ఊరేగింపులు నిర్వహించాలన్నారు. ఊరేగింపుల సమయంలో డీ.జేలు, అధిక శబ్దపూరిత మ్యూజిక్ వాడకూడదని, ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించకుండా మున్సిపల్, పోలీస్ శాఖల సూచనల మేరకు మాత్రమే ఊరేగింపులు కొనసాగించాలన్నారు. జిల్లా ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, క్రమశిక్షణతో, శాంతియుతంగా వినాయక నిమజ్జన కార్యక్రమం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.
అనంతరం దేవాలయంలో జరుగుతున్న అభివృద్ధి పున నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. ఉత్తర ద్వార దర్శనం, చిత్రకూటమండపంపరిసరాలను,గోశాల ప్రాంతాన్నీ, అన్నదాన సత్రం,విస్తా కాంప్లెక్స్, శివాలయానికి వెళ్లే మార్గం, రామాలయంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులు మాడవీధులను, పరిసర ప్రాంత అభివృద్ధి నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.
అభివృద్ధికి సంబంధించిన వివరాలను సంబంధిత అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు.
కాంట్రాక్టర్స్ ను ఆలయ నిర్మాణ పనులు సకాలంలోపూర్తయ్యేలాచూడాలని తెలియజేసారు. ఎటువంటి నాణ్యతా లోపాలు లేకుండా, దశాబ్దాల కాలం పాటు నిర్మాణాలు ప్రతిష్టంగా ఉండేలా చూసుకోవాలని స్పష్టం చేశారు. గోదావరి పుష్కరాల ప్రారంభంలోపు గోదావరి పరివాహక ప్రాంతంలో గల గోదావరి ఘాట్లు నిర్మాణాలు అభివృద్ధి పనులు పూర్తిచేసేలా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.
ఈ కార్యక్రమంలో భద్రాచలం సర్పంచ్ పూనం కృష్ణ,డీఎస్పీ అరుణ్ కుమార్,పంచాయతీ ఈ.ఓ శ్రీనివాస్ రావు, దేవాలయ ఈ.వో దామోదర్ రావు,ఎం.వీ.ఐ సంఘం వెంకట పుల్లయ్య ఇరిగేషన్ ఏ.ఈ.ఈ లు రవితేజ, గణేష్, ఐ.టీ.సీ ప్రతినిధులు చెంగల్ రావు, దుర్గాప్రసాద్, వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# విలేఖరులు కావలెను

http://www.janasamudram.com

**జనసముద్రం న్యూస్ పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..**




జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

సంప్రదించండి..

9494184136


Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram